## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హ(జ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్
**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly BADAR Qadian Telugu

సంపుటి 3
సంచిక 28
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

12 జూన్ 2018, 27 షవ్వాల్ 1439 హి.ఖ, 12 వఫా 1397, హి.శ,


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

رَبَّنَاۤ اٰتِنَا فِی الدُّنْیَا حَسَنَۃً
وَّفِی الْاٰخِرَۃِ حَسَنَۃً
وَّقِنَا عَذَابَ النَّارِ

" ఓ మా ప్రభువు! మాకు ప్రపంచము నందు కూడ సౌభాగ్యములను ప్రసాదించుము. పరలోకము నందు కూడ సౌభాగ్యములను ప్రసాదించుము. మమ్ము నరకాగ్ని నుండి రంక్షించుము" **(బఖ్రహ్ : 202)**

సయ్యదినా హ(జ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా సూచించిరి: కిస్తియే నూహ్‌లో పేర్కొనబడిన మా ఉపదేశములను అహ్మదీయులందరు పఠించవలెను. ఒక విధముగా పూర్తి కిస్తియే నూహ్ రచననే పఠించుటకు ప్రయత్నించినచో ఉత్తమం.

**మన స్వర్గము మన అల్లాహ్. మన సర్వానందములు మన అల్లాహ్ యందే గలవు. అతనిని మేము తిలకించితిమి. అందములన్నియు అతని యందే పొందితిమి. ప్రాణాలు అర్పించైనా పొందగల సంపత్తి అతడు. సర్వస్వము ధారపోసి కొనగల ముత్యమిది. ఓ దురదృష్టవంతులారా! మీ దాహము తీర్చు చెలిమ వైపు పరుగెత్తుము, మిమ్ము రక్షించి జీవిత మొసంగు చెలిమ ఇది.**

**ఉపదేశము: హ(జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

అల్లాహ్ గొప్ప విశ్వాస పాత్రుడు. విశ్వాస పాత్రుల కొరకు అతడు అద్భుత కార్యములొనరించును. ప్రపంచము వారిని కబళించగోరును. శత్రువులు వారిని కోపగించుకొందురు. కాని వారి మిత్రుడు వారిని ప్రతి సంహారక కార్యము నుండి రక్షించును. అన్ని రంగాలలో వారికి జయమును ప్రసాదించును. అతనిని వీడని వాడు ఎంతో పుణ్యాత్ముడు. అదృష్టవంతుడు. మేము అతనిని విశ్వసించితిమి. మేము అతనిని గుర్తించితిమి. సర్వ ప్రపంచమునకు సర్వాధికారి. అతడే నాకు సువార్త వాణిని అవతరింపజేసెను. నా కొరకు గొప్ప సంకేతములను చూపెను. ఈ కాలమునకు నన్ను మసీహ్ మౌవూద్‌గా పంపించినదతడే. అతడు తప్ప మరో అల్లాహ్ ఆకాశము నందు గాని, భూమి యందు గాని లేడు. అతనిని విశ్వసించని వాడు శుభములకు దూరమై ఆపదలలో చిక్కుకొని వుండును. అతని ప్రకాశవంతమైన సువార్త వాణిని పొందితిమి. ప్రపంచ దేవుడతడేనని మేము గుర్తించితిమి, చూచితిమి. అతడు తప్ప మరొక దైవం లేడు. మేము గుర్తించిన అల్లాహ్ ఎంతో శక్తి మంతుడు. సర్వాధికారి, శుభములు గలవాడు. అతని గ్రంథము, వాగ్దానమునకు విరుద్ధముగా వున్నవి తప్ప అతనికి అసాధ్యమైనదేమియును లేదు. కనుక తానూహించి సృష్టించిన శాసనాలనవలంభించు ప్రకృతి ప్రియుల వలే మీరు ప్రార్థించకుము. వాటిని అల్లాహ్ గ్రంథము ధృవీకరించ లేదు. వారు ధిక్కరించబడిన వారు. వారి ప్రార్ధనలు ఎన్నడూ స్వీకరించబడవు. వారు అంధులు, దృష్య శక్తిని కోల్పోయిన వారు, వారు మృతులు, సజీవులు కారు. వారి స్థితిగతుల ప్రకారము వారితో వ్యవహరించబడును. నీ అల్లాహ్ సర్వ శక్తిమంతుడని విశ్వసించి నీవు ప్రార్థించినప్పుడే నీ ప్రార్థన స్వీకరించబడును. మేము చూసిన అద్భుతాలను నీవు చూడగలవు. మా సాక్ష్యము అనుభపూరితము. కట్టుకథ కానేకాదు. అల్లాహ్‌ను సర్వశక్తిమంతుడని భావించని వాడు ఆపదలలలో చిక్కుకొనినప్పుడు అతనినే వేడుకొనుట చోద్యము కాదా? ఓ సజ్జనుడా! నీ విట్లు చేయకుము. గణించలేని నక్షత్రములను స్థంభము లేనిదే వ్రేలాడగట్టిన వాడు, భూమ్యాకాశములను పుట్టించినవాడే నీ అల్లాహ్. నీ కార్యమెనర్చుట అతనికి సాధ్యము కాదని ఊహింతువా? నీ ఊహ వలన నష్టము పొందునది నీవే సుమా! అనన్య అద్భుతాలు గలవాడు మన అల్లాహ్. కాని అతనిని నమ్మి విశ్వాసపాత్రులైన వారే చూడగలరు. అతడు శక్తిమంతుడని నమ్మని వారికి, విశ్వాసపాత్రులు కాని వారికి, అతనితో సంభంధములేని వారికి అతడు అద్భుతాలు, మహిమలు చూపడు.

సర్వాధికారుడు, శక్తి మంతుడైన ఒక దైవమున్నదని తెలియని వాడు ఎంతో దురదృష్టవంతుడు. మన స్వర్గము మన అల్లాహ్. మన సర్వానందములు మన అల్లాహ్ యందే గలవు. అతనిని మేము తిలకించితిమి. అందములన్నియు అతని యందే పొందితిమి. ప్రాణాలు అర్పించైనా పొందగల సంపత్తి అతడు. సర్వస్వము ధారపోసి కొనగల ముత్యమిది. ఓ దురదృష్టవంతులారా! మీ దాహము తీర్చు చెలిమ వైపు పరుగెత్తుము, మిమ్ము రక్షించి జీవిత మొసంగు చెలిమ ఇది. ఇతడు మీ అల్లాహ్!. లోకులు వినునట్లు నేనెట్లు చాటింతును?. లోకులు చెవులు విప్పి వినుటకు నేనే చికిత్స చేయవలెనో గదా?. మన ఉపాయాలన్నిటికి మూలము అల్లాహ్.

మీరు అల్లాహ్‌కు అంకితమైనచో నిశ్చయముగా అల్లాహ్ మీవాడే. మీరు నిద్రించినచో మీ కొరకు అతడు జాగరణ చేయును. శత్రువులను మీరెరుగరు, కాని అతడేరుగును. వారి యుక్తులను భంగ పరుచును. మీ అల్లాహ్ యందే మహిమలు గలవో మీరింత వరకు ఎరుగరు. మీరెరిగినచో ప్రపంచము కొరకు దు:ఖించరు. ధన సంపత్తి గల వాడు ఒక పైసా పోయినచో ఏడ్చునా? విలపించునా? మృత్యువును కోరునా? ప్రతి అవసరమును అల్లాహ్ తీర్చునని, అతడే ఒక గొప్ప కోషాగారమని మీరేరిగినచో ప్రపంచ సంపదల కొరకు మీరిట్లు చేయుదురా?. అల్లాహ్ ఒక ప్రియమైన కోషాగారము. అడుగడున మీకతడు సహాయపడును. అతడు లేనిది మీరు లేరు. అతనిని గుర్తించుము. ఆదరించుము. మీ ఆస్తి పాస్తులు, మీ ఉపాయయుక్తులు వ్యర్థములైనవి. ఇతర జాతులు ఆస్తి పాస్తులపై పూర్తిగా ఆధారపడి మట్టి తినిన సర్పము వలేనున్నారు. వారి ననుసరించకుము. వారు రాబంధువుల వలె, కుక్కల వలె చచ్చిన వాటిని తినగోరిన వారు, వారు అల్లాహ్‌కు చాలా దూరమైనవారు. మానవులను పూజించిరి, పంది మాంసంను తినిరి. మధ్యపానంను నీటి వలె సేవించిరి. ఆస్తిపాస్తులను నమ్మి అల్లాహ్ సహాయమునడుగక మృత్యువాత పడిరి. గూటి నుండి ఎగిరిపోయిన పావురము వలే వారిలో నుండి ఆత్మలు వెళ్ళిపోయినవి. వారిలో ప్రపంచ వ్యామోహము వ్యాపించినది. అది వారి అంతరగమును పూర్తిగా నాశనము చేసినది. కనుక మీరు ఈ రుగ్మతతో భయపడుము. అవసర నిమిత్తము అస్తి పాస్తుల సేకరణ తప్పుకాదు. కాని పూర్తిగా ఇతర జాతుల వలే ప్రపంచ వ్యామోహములో మునిగి వాటి నొసంగు అల్లాహ్‌ను విస్మరించుట హానికరము. మీరు దృష్య శక్తి కలిగి ఉన్నచో అల్లాహ్‌ను తప్ప మరేమియును చూడలేరు. అతడు కోరనిచో మీరు తమ చేతులను దగ్గరకు గాని, దూరము గాని చేయలేరు. ఒకడు పరిహసించును, విచారము. పరిహాసము కంటే మరణించిన బాగుండేడిది.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 18-21).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఒక సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా సమాజము నుండి 70 వేల మందితో కూడిన బృందము స్వర్గములో ప్రవేశించును. వారి ముఖములు పున్నమి చంద్రుని వలె ప్రకాశించుచుండును. హజ్రత్ అబూహురైరహ్ మరల ఇట్లనిరి: హజ్రత్ ఉకాష బిన్ మిహ్సన్ తన దుప్పటిని సరిచేసుకుంటూ నిలబడి ఓ రసూల్లుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం అల్లాహ్ నన్ను కూడ వారిలో చేర్చాలని ప్రార్థన చేయగలరని వేడుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అల్లాహ్! ఇతన్ని కూడ వారిలో చేర్చమని దుఆ చేసిరి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధార్మికత ఎంతటి పరిపూర్ణ స్థాయికి చేరుకున్నదనగా, వారి సమాజంలోని 70వేల మంది వారి ధార్మికత మరియు ప్రత్యేక విశిష్టతల వలన మరియు దైవాను గ్రహముల వలన ప్రళయ దినమున ఎలాంటి లెక్కింపుల సమస్యలు లేకుండా గౌరవించబడెదరు. 70వేలు అనగా ఒక జాతీయపదం ప్రకారం అధికసంఖ్యలో అని కూడ అర్థం.

హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు ఖిలాఫత్‌లో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్‌తో కలిసి హజ్రత్ ఉకాషను మార్గభ్రష్టులను శిక్షించుటకు పంపిరి. ఈసా బిన్ అమ్లియా తన తండ్రితో ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ఖాలీద్ బిన్ వలీద్ శత్రువులతో పోరాడుచున్నప్పుడు అజాన్ శబ్ధం విన్నచో శత్రువులతో పోరాడేవారు కాదు, అజాన్ శబ్ధం ముగిసిన తరువాతయే వారు శత్రువులతో పోరాడేవారు.

హజ్రత్ ఖార్జ, వారి సల్లం చిన్నాన కుమారుడైన హజ్రత్ సాద్ బిన్ రబీ ఇద్దరిని ఒకే సమాధిలో పూడ్చివేసిరి. ఒక కథనము ఇట్లు గలదు. ఉహద్ రోజున హజ్రత్ అబ్బాస్ బిన్ ఉబాదహ్ గట్టిగా ఇట్లు ప్రకటించుచుండెను. ఓ ముస్లిములారా! అల్లాహ్, తమ ప్రవక్తతో కలిసి వుండుము. మీరు మీ ప్రవక్త పట్ల అవిధేయత వహించినందున మీకు ఈ ఆపద వచ్చినది. అతడు మీకు సహకరించునని వాగ్దానము చేసెను. కాని మీరు సహనం వహించలేదు. అనంతరం హజ్రత్ అబ్బాస్ బిన్ ఉబాదహ్ స్వయముగా తమ రక్షక కవచం విడిచిరి. మీకు దీని అవసరం వుందా అని హజ్రత్ ఖార్జ బిన్ జైద్‌ను అడిగిరి. మీరు ఆశించుచున్నదే నేను కూడ ఆశించుచున్నానని ఖార్జ సమాధానమిచ్చిరి. అనంతరం వారు శత్రువుతో పోరాడిరి.

ముహర్రమ్ 9 హిజ్రిలో వారు సల్లల్లాహు అలైహి వసల్లం దానము, జకాత్ వసూలు చేయుటకు విడి విడిగా వ్యక్తులను నియమించిరి. అప్పుడు హజరమౌత్ ప్రాంతములో వసూలు చేయుటకు హజ్రత్ జియాద్‌ను నియమించిరి. హజ్రత్ ఉమర్ కాలము వరకు వారు ఇదే సేవలో కొనసాగిరి. ఈ సేవ నుండి విరమణ పొందిన తరువాత వారు కూఫలో నివాసమేర్పరచుకొనిరి. అక్కడే హిజ్రి 41వ సం॥ మృతి చెందిరి.

రజీ దర్ఘటనలో నేను కూడ ఇబ్నే తారిఖ్, జైద్, మసద్‌లతో ఉన్నచో ఎంత బాగుండును. ఆశలు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చకున్ననునేను నా మిత్రులు ఖబీబ్ మరియు ఆసిమ్‌లను కాపడుకోగలను. ఒకవేళ నేను ఖిలాద్‌ను పొందిన కూడ కాపడుకునే వాడిని.

ఉపకారము చేయువాడు, బాధలను దూరము చేయు అల్లాహ్‌కు కృతజ్ఞతలు, అతని ప్రవక్తపై దురూద్, సలాం ఎందుకనగా మానవులను, జిన్నాతుల ఇమామ్. పవిత్ర హృదయుడు, స్వర్గము వైపు ఆకర్షించువాడు. వారి అనుచరులపై సలాం. వారు విశ్వాస చెలిమ వైపు దాహముతో పరుగెత్తిరి. అంధకార రాత్రులలో విజ్ఞాన, ఆచరణ కాంతితో ప్రకాశితులైరి.

మరొక సందర్భములో ఇలా తెల్పిరి: పగలు యుద్ధ వీరులు, రాత్రుల ఆరాధకులు, ధర్మ నక్షత్రములుగా వుండిరి. తమ విజ్ఞాన, ఆచరణ స్థితులను మెరుగుపరచుకొను, రాత్రుల ప్రార్థనల ప్రమాణములను పెంచుకొను అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కూడ కల్పించుగాక!.

గౌ॥ ఇస్మాలీయ్ మాలా ఘూలా ముబల్లిఘ్ సిల్‌సిల యుగాండా గారు 25 మే 2018వ తేదీన జుమా నమాజ్‌కు ముందే గుండెపోటుతో 64 సంవత్సరాల వయస్సులో మృతి చెంది తమ స్వచ్ఛమైన దైవాన్ని చేరుకొనిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 01 జూన్ 2018 ( 01 ఎహ్సాన్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ۔
صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ۔

హజ్రత్ ఉకాష బిన్ మిహ్సన్ అనే ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఒక అనుచరులు వుండేవారు. హజ్రత్ ఉకాష బిన్ మిహ్సన్ ప్రఖ్యాతిగాంతిన అనుచరులలో పరిగణింపబడేవారు. వారు గుర్రముతో బదర్ యుద్ధములో పాల్గొనిరి. ఆ రోజు వారి ఖడ్గము విరిగి పోయెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి ఒక కర్ర అందించిరి. అది వారి చేతిలో అతి పదునైన ఇనుప ఖడ్గముగా రూపుదిద్దుకొనెను. వారు దానితోనే యుద్ధము చేయుచుండగా విజయము వరించెను. ఈ ఖడ్గముతోనే వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి అన్ని యుద్ధములలో పాల్గొనిరి. వారు మృతి చెందేంత వరకు ఈ కర్రపు ఖడ్గము వారి వద్ద వుండెను. దానికి ఔన్ అని నామకరణం చేయబడింది. మీరు లెక్క ఒప కుండానే స్వర్గములో ప్రవేశింతురని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి శుభవార్త అందించిరి. అరబ్బులలోని ఉత్తమోత్తమ రోధకుడు మనతో పాల్గొంటున్నాడని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధ సమయంలో ప్రస్తావించగా, వారు ఎవరని అనుచరులు అడిగిరి. అందుకు ఉకాష బిన్ మిహ్సన్ అని వారు(స) సమాధానమిచ్చిరి.

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. ఒక సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా సమాజము నుండి 70 వేల మందితో కూడిన బృందము స్వర్గములో ప్రవేశించును. వారి ముఖములు పున్నమి చంద్రుని వలె ప్రకాశించుచుండును. హజ్రత్ అబూహురైరహ్ మరల ఇట్లనిరి: హజ్రత్ ఉకాష బిన్ మిహ్సన్ తన దుప్పటిని సరిచేసుకుంటూ నిలబడి ఓ రసూల్లుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం అల్లాహ్ నన్ను కూడ వారిలో చేర్చాలని ప్రార్థన చేయగలరని వేడుకొనిరి. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అల్లాహ్! ఇతన్ని కూడ వారిలో చేర్చమని దుఆ చేసిరి. అనంతరం అన్సారులలోని ఒకరు నిలబడి ఓ రసూల్లుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం నన్ను కూడ అల్లాహ్ తఆలా వారిలో చేర్చాలని ప్రార్థన చేయగలరని విన్నవించుకొనెను. ఈ అవకాశమును నీ కంటే ముందు ఉకాష కైవసం చేసుకొనెనని రసూల్లుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లం బదులిచ్చిరి. ఉకాష ఈ విషయంలో అందరి కన్న తొందరగా అవకాశంను కైవసం చేసుకునెను.

ఈ విషయమును తెల్పుచూ తాను రచించిన చరిత్ర పుస్తకములో హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ గారు ఇలా వ్రాసిరి: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశంలో నా సమాజానికి చెందిన 70వేల మంది ఎలాంటి లెక్కలు లేకుండానే స్వర్గములో ప్రవేశించెదరను అంశం ప్రస్తావనకు వచ్చినది. అనగా వారు ధార్మికతతో పరిపూర్ణులగుదురు. వారి కోసం దేవుడు తన కరుణా కటక్షములను తెరిచి వుంచును. వారిని ఏ విధమైన లెక్కలు అడుగబడవు. అంతేగాకా హుజూర్ (స) వారిని గూర్చి

ఏ విధముగానైతే ఆకాశములో పున్నమి రోజున చంద్రుడు కాంతిలీనునో ఆ విధముగా వారి ముఖములు ప్రళయ దినమున కాంతిలీనునని తెల్పిరి. ఆ సమయంలో హజ్రత్ ఉకాష పై విషయమును గుర్తుచేస్తు తన కోసం దుఆ చేయాలని హుజూర్ (స) ను వేడుకొనిరి. వీరిని కూడ వారిలో చేర్చమని హుజూర్ (స) దుఆ చేసిరి. ఈ విషయమును ఎంతో అలంకరణ ప్రాయముగా మిర్జా బషీర్ అహ్మద్ విశదీకరించిరి. ఆపై చర్చించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమావేశంలో జరిగిన ఈ చిన్న సంఘటన తనలో ఒక గొప్ప వివేకపూరిత జ్ఞానంను కల్గి ఉన్నది. ఎందుకనగా ముహమ్మదియ్యా సమాజంపై అల్లాహ్ తాలాకు ఎంతో దయానుగ్రహము గలదను విషయం మనకు ముందుగా తెలుస్తుంది. అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ధార్మికత ఎంతటి పరిపూర్ణ స్తాయికి చేరుకున్నదనగా, వారి సమాజంలోని 70వేల మంది వారి ధార్మికత మరియు ప్రత్యేక విశిష్టతల వలన మరియు దైవాను గ్రహముల వలన ప్రళయ దినమున ఎలాంటి లెక్కింపుల సమస్యలు లేకుండా గౌరవించబడెదరు. 70వేలు అనగా ఒక జాతీయపదం ప్రకారం అధికసంఖ్యలో అని కూడ అర్థం. అంతేగాకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఎంతటి గౌరవస్థానం గలదనగా, వారి ధార్మికత వలన అల్లాహ్ తాలా వెనువెంటనే వారిపై దివ్యస్వప్నం ద్వార లేదా సువార్తవాణి ద్వారా ఉకాష కూడ ఆ 70వేల మందిలో చేర్చబడినారని తెలుపడం జరిగింది. బహుశా ముందుగా ఆ బృందములో ఉకాష ఉండకపోవచ్చును కాని హుజూర్ (స) దుఆల వలన అల్లాహ్ తాలా వారికి ఈ విశిష్టతను కల్పించవచ్చును. మనకు తెలియు మూడో విషయమేమనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అల్లాహ్ తాలాకు ఇవ్వవలసిన గౌరవమర్యాదలను గూర్చి కూడ తెలియును. అంతేగాకా వారు (స) తమ సమాజీకులను ఆచారణాత్మకతలో అభివృద్ధి పర్చాలని తలచిరి. అందుకే ఉకాష తరువాత మరొక అనుచరుడు వారి(స)ను తన కోసం దుఆ చేయమని విన్నవించుకోగా, ఆ పవిత్ర సమజపు ధార్మిక స్థానపు విలువ వారికి తెలిసినందున వారు ఇతరుల కోసం దుఆ చేయుటకు నిరాకరించిరి. ముసల్మానులు ధార్మికత మరియు విశ్వాసంలో పటిష్టతకు చేరుకోవాలనే శ్రద్ధ వారిలో కల్పించుటకు మాత్రమే ఇలా చేయడం జరిగింది. ఒకవేళ మీరు ఈ విషయం వైపు శ్రద్ధ చూపినచో మీరుకూడ ఆ స్థానమునకు చేరుకుందురని ఈ సంఘటన ద్వారా తెలుపడమైనది. మనకు తెలియు నాలుగవ విషయమేమనగా, వారి (స) ఉన్నత లక్షణాలను గూర్చి మనకు అవగాహణ కల్గుతుంది. అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించిన వ్యక్తిని నేరుగా నిరాకరించలేదు. అతని మనస్సును గాయపర్చలేదు. వారు ఎంతో వివేకముతో ఆప్యాయతతో కూడిన సమాధానంను ఇచ్చి ఆ విషయమును ప్రక్కన పెట్టిరి. ఇది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విశిష్ట లక్షణం.

వివిధ యుద్ధములలో నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉకాషను సైన్యాధికారిగా నియమించి పంపిరి. హిజ్రి 6వ సం॥ రబీవుల్ అవ్వల్‌లో 40 మంది ముస్లిములకు నాయకునిగా హజ్రత్ ఉకాషను నియమించి బనీ అసద్‌ను ఎదురించుటకు పంపిరి. ఈ వర్గము ఒక చెలిమ వద్ద విడిది చేసి వుండెను. దాని పేరు ఘమర్ కాగా ఇది మదీనా నుండి మక్కాకు వెళ్లే దారిలో కొన్ని రోజుల ప్రయాణ దూరములో వుండెను. అవిశ్వాసులు దుర్మార్గానికి పాల్పడక ముందే వారిని నిలువరించాలని ఉకాష బృందము అతి వేగంగా ప్రయాణించి అక్కడికి చేరెను. కాని ముస్లిముల రాక విషయము వారికి తెలిసినందున వారు అక్కడి నుండి పలాయనమైరి. కనుక ఉకాష వారి బృందము తిరిగి మదీనా చేరుకొనిరి. అక్కడ ఎలాంటి యుద్ధము సంభవించలేదు. అనగా అనవసరముగా వారితో యుద్ధము చేయుటకు కూడ వారు ప్రయత్నించలేదు. కాని వీరికి లేదా ముసల్మానులకు యుద్ధాలు చేయాలనే ఉత్సాహం అధికముగా ఉండేదని వీరిపై ఆరోపణలు కూడ చేస్తుంటారు.

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ ఇట్లనిరి. "నసర్" అధ్యాయము రసూలుల్లాహ్ సల్లల్లాహ్ అలైహి వసల్లంపై అవతరించగా అజాన్ ఇవ్వాలని వారు సల్లల్లాహ్ అలైహి వసల్లం బిలాల్‌ను ఆజ్ఞాపించిరి. నమాజ్ తరువాత వారు సల్లల్లాహ్ అలైహి వసల్లం ఒక ఖుత్బా ప్రసంగించిరి. దానిని విని ప్రజలు చాలా రోధించిరి. ఓ ప్రజలారా! నేనెలాంటి ప్రవక్తనని వారు సల్లల్లాహ్ అలైహి వసల్లం అడిగిరి. ప్రజలిట్లు సమాధానమిచ్చిరి. అల్లాహ్ తఆలా మీకు సత్ఫలితము నొసంగుగాక! మీరు ఉత్తమోత్తమ ప్రవక్త. కరుణించు తండ్రి వలె మాకు మీరున్నారు. కరుణించు, ఉపదేశించు సోదరుని వలె మీరున్నారు. అల్లాహ్ తఆలా సందేశమును మీరు మాకందించారు. అతని దివ్యవాణి అందించిరి. మంచి ఉపదేశముతో మమ్ములను దేవుని మార్గము వైపు ఆహ్వానించిరి. ప్రవక్తలకు ఇచ్చే విధముగా అల్లాహ్ తఆలా మీకు ఉత్తమోత్తమ ప్రతిఫలము నొసంగుగాక! వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ ముస్లిముల వర్గము! మీపై అల్లాహ్, నా హక్కును ప్రమాణముగా చేసి నేను అడుగుచున్నాను. నా తరుపున ఎవరిపైనా హింస, అన్యాయము జరిగినచో నిలబడి నాతో ప్రతీకారము తీర్చుకోవచ్చును. కాని ఎవరు నిలబడ లేదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం రెండవ సారి ప్రమాణము పేరున అడిగిరి. కాని ఎవరు నిలబడలేదు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం మూడవ సారి ప్రమాణము పేరున ఇట్లడిగిరి. నా తరుపున ఎవరిపైనా హింస, అన్యాయము జరిగినచో నిలబడి ప్రళయ దినమున తీర్చుకునే బదులు నాతో ప్రతీకారము తీర్చుకోవచ్చును. అప్పుడు ప్రజల మధ్య నున్న ఉకాష నామము గల ఒక వృద్ధుడు నిలబడెను. ముస్లిములను దాటుచు వారు ముందుకు వచ్చి, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదుట నిలబడిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్ల! నా తల్లిదండ్రులు మీపై త్యాగమగుదురు గాక! మీరు పదే పదే ప్రమాణము పేరున అడగనిచో నేను నిలబడే వాడిని కాదు. నేను మీతో ఒక యుద్ధములో పాల్గొంటిని. తిరుగు ప్రయాణములో నా ఒంటె మీ ఒంటె సమీపమునకు చేరెను. మీ పాదములను ముద్దాడుటకు నేను ఒంటె దిగి మీ వద్దకు వచ్చితిని. కాని మీరు తమ కర్రను ఆడించిరి. అది నా వీపున తగిలెను. ఆ కర్రతో మీరు ఒంటెను కొట్టిరా లేక నన్ను కొట్టిరా నాకు తెలియదు. అల్లాహ్ వైభవ ప్రమాణము! అల్లాహ్ తఆలా ప్రవక్త ఉద్దేశపూర్వకముగా నిన్ను కొట్టలేదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానమిచ్చిరి. అనంతరం ఓ బిలాల్! ఫాతిమా వద్దకు వెళ్లి ఆమె వద్ద నుండి ఆ కర్రను తీసుకొని రా! అని బిలాల్‌ను హుజూర్ (స) ఆదేశించెను. హజ్రత్ బిలాల్ వెళ్లి హజ్రత్ ఫాతిమాతో ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తె! నాకు కర్ర ఇవ్వండని అడిగిరి. అందుకు హజ్రత్ ఫాతిమా (రజి) ఓ బిలాల్! నా తండ్రి ఈ కర్రతో ఏమి చేయదలచెను. ఇది యుద్ద సమయం కాకుండా హజ్ మాసం కాదా! అని ఆశ్చర్యమును వ్యక్తపర్చిరి. అందుకు హజ్రత్ బిలాల్ ఇట్లనిరి. ఓ ఫాతిమా! మీరు మీ తండ్రి విషయంలో ఎంతటి నిర్లక్ష్యములో ఉన్నారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలకు వీడుకోలు తెలుపుచున్నారు. ప్రపంచమును వీడి వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నారు. తనతో ప్రతీకారం తీర్చుకొను అవకాశమును కల్పిస్తున్నారు. అప్పుడు హజ్రత్ ఫాతిమా ఆశ్చర్యముతో, ఆవేదనతో ఇట్లనిరి. ఓ బిలాల్! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రతీకారం తీర్చుకోవాలని ఎవరు కోరుకుందురు?. మరల హజ్రత్ ఫాతిమా (రజి) ఇట్లనిరి. ఓ బిలాల్! ప్రతీకారం తీర్చుకొను వ్యక్తి ముందుర వీరివురిని నిలబడమని, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎలాంటి ప్రతీకారం తీసుకోకుండా చూడమని హసన్ మరియు ఉస్సేన్‌లకు సమాచారంను అందించుము. తరువాత హజ్రత్ బిలాల్ మస్జిద్‌కు చేరుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఆ కర్రను అందించిరి. ఆ కర్రను హుజూర్ (స) ఉకాషకు అందించిరి. ఈ దృశ్యంను చూస్తున్న హజ్రత్ అబూబకర్ మరియు హజ్రత్ ఉమర్ ఇరువురు లేచి నిలబడిరి, ఓ ఉకాష! మేము నీ ముందర నిలబడి ఉన్నాము. నీవు మాతో ప్రతికారం తీర్చుకొనుము, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఏమి అనకుమని విన్నవించుకొనిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిరువురితో ఇలా అనిరి. ఓ అబూబకర్! ఓ ఉమర్! మీరు ఆగండి. మీ ఇరువురి ఘనతను గూర్చి అల్లాహ్‌కు తెలియును. ఆ తరువాత హజ్రత్ అలి (రజి) నిలబడి ఇట్లనిరి. ఓ ఉకాష! నేను నా జీవితము నంతయు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో గడిపినాను. కావున నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రతీకారం తీర్చుకొను విషయమును నా మనస్సు

అంగీకరించడం లేదు. కావున నేను సిద్ధముగా ఉన్నాను. నాతో నీవు ప్రతీకారం తీర్చుకొనుము. కావలసినచో నన్ను 100 సార్లు కొట్టుము, కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రతీకారం తీర్చుకొనకుము. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి: ఓ అలి! కూర్చొనుము. అల్లాహ్ తాలా నీ సంకల్పము, నీ ఉద్దేశమును గూర్చి అవగాహణ కల్గి ఉన్నాడు. ఆ తరువాత హజ్రత్ హసన్ మరియు హజ్రత్ ఉస్సేన్ ఇరువురు నిలబడి ఇట్లనిరి. ఉకాష! మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూతురు కుమారులము. కావున నీవు మాతో ప్రతీకారం తీర్చుకున్నచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రతీకారం తీర్చుకున్నట్లు అగును. అందుకు హుజూర్ (స) వారిరువురితో ఇలా అనిరి. ఓ నా ప్రియమైన వారలారా! మీరు కూర్చొనుము. ఆ తరువాత హుజూర్ (స) ఇలా అనిరి. ఓ ఉకాష! ప్రతీకారం తీర్చుకొనుము. అందుకు హజ్రత్ ఉకాష ఇలా విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీరు నన్ను కొట్టినప్పుడు నా వీపున వస్త్రము లేకుండెను. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ వీపు నుండి వస్త్రము తొలగించిరి. ఈ దృశ్యమును చూస్తున్న ముస్లిములు అభిమానముతో ఒకవైపు రోధించసాగిరి. మరోవైపు ఓ ఉకాష! నీవు నిజముగనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ప్రతీకారం తీర్చుకొందువా? అని ప్రశ్నించసాగిరి. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శరీర తెల్లదనమును ఉకాష చూడగానే అభిమానముతో ముందుకు వచ్చి వారి శరీరమును ముద్దాడ సాగిరి. ఆపై ఇలా తెల్పిరి. మీతో ప్రతీకారము తీర్చుకొనుటకు ఎవరు ఆలోచించగలరు.అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతీకారమైనా తీసుకోవలెను లేదా క్షమించవలెనని తెలిపిరి. అందుకు హజ్రత్ ఉకాష అల్లాహ్ ప్రళయ దినమున నన్ను క్షమించుననే ఆశతో నేను క్షమించుచున్నానని సామాధాన మిచ్చిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలనుద్దేశించి స్వర్గములో నా మిత్రున్ని చూడదలచిన వారు ఈ వృద్ధున్ని చూడవచ్చునని తెల్పిరి. ముస్లిములు వెంటనే నిలబడి హజ్రత్ ఉకాష నుదుటిని ముద్దాడుతు, నీవు చాలా గొప్ప స్థాయినందుకొంటివి, నబీ సల్లల్లాహు అలైహి వసల్లం మిత్రుత్వమును పొందితివని వారికి దక్కిన అదృష్టమునకు శుభాకాంక్షలు తెలపసాగిరి. వీరు హజ్రత్ ఉకాషగారు. ఆరువాత ఇలాంటి అవకాశము లభిస్తుందో? లభించదో ?, ఒకవైపు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తిరుగు ప్రయాణంను గూర్చి తెల్పుచున్నారు. కావున ఇప్పుడే వారి శరీరాన్ని తాకడమే కాకుండా ముద్దాడాలని వారు ఆ సందర్భము నుండి ప్రయోజనంను పొందిరి.

హజ్రత్ అబూబకర్ రజియల్లాహు అన్హు ఖిలాఫత్‌లో హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్‌తో కలిసి హజ్రత్ ఉకాషను మార్గభ్రష్టులను శిక్షించుటకు పంపిరి. ఈసా బిన్ అమ్‌లియా తన తండ్రితో ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ఖాలీద్ బిన్ వలీద్ శత్రువులతో పోరాడుచున్నప్పుడు అజాన్ శబ్దం విన్నచో శత్రువులతో పోరాడేవారు కాదు, అజాన్ శబ్ధం ముగిసిన తరువాతయే వారు శత్రువులతో పోరాడేవారు. వారు (రజి) బజఅ ప్రాంతములో ఉన్న శత్రువుల వద్దకు చేరుకొని శత్రువుల వార్తలు తీసుకొని రావలెనని హజ్రత్ ఉకాష బిన్ మిహ్‌సన్, హజ్రత్ సాబిత్ బిన్ అక్రమ్‌ను ఖాలిద్ బిన్ వలీద్ పంపిరి. వారిద్దరు గుర్రములపై ప్రయాణించిరి. హజ్రత్ ఉకాష గుర్రము పేరు అర్రజామ్ కాగా హజ్రత్ సాబిత్ గుర్రము పేరు అల్ ముహ్‌బిర్. వీరిద్దరు తలీహ, అతని సోదరుడు సలీమాకు తారస పడిరి. వారిద్దరు ముస్లిముల కదలికలను తెలుసుకొనుటకు సైన్యము కంటే ముందు చేరుకొనిరి. లీహ హజ్రత్ ఉకాషకు ఎదురు వచ్చెను. సల్మ హజ్రత్ సాబిత్‌కు ఎదురు వచ్చెను. ఆ సోదరులిద్దరు ఆ ఇద్దరు అనుచరులను హతమార్చిరి. అబూ వఅఖ్దసీ ఇలా ఉల్లేఖించిరి. 200లతో కూడిన మా చిరు సైన్యం పెద్ద సైన్యం కన్న ముందు ఉండేవారము. అలా మేము ఆ ఇరువురు అమరుల వద్దకు అనగా హజ్రత్ ఉకాష మరియు హజ్రత్ సాబిత్ వద్ద చేరుకొని నిలుచున్నాము. కొంత సమయం తరువాత హజ్రత్ ఖాలిద్ అక్కడికి చేరుకొనిరి. వారి ఆదేశానుసారం హజ్రత్ సాబిత్ మరియు హజ్రత్ ఉకాషను ఆ రక్తముతో కూడిన దుస్తువులతోనే సమాది చేసినాము. హిజ్రి 12వ సం॥ ఈ సంఘటన సంభవించెను. ఈ విధముగా వారు అమరులైరి.

ఆన్‌హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో అనుచరులు హజ్రత్ ఖార్జ బిన్ జైద్ వుండిరి. ఖజ్రజ్‌లోని అఘజ్ వంశమునకు హజ్రత్ ఖార్జ బిన్ జైద్ చెందివుండిరి. హజ్రత్ ఖార్జ కుమార్తె హజ్రత్ హబీబహ్ బిన్తె ఖార్జ హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు సతీమణి. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు కుమార్తె ఉమ్మె కుల్సూమ్ వీరి ద్వారానే జన్మించిరి. హజ్రత్ ఖార్జ బిన్ జైద్ మరియు హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హును రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బంధువులుగా చేసిరి. వీరిది సంపన్న కుటుంబం. వారు ప్రముఖ అనుచరులలో పరిగిణంచబడే వారు. వీరు ఉఖ్బాలో బైఅత్ చేసిరి. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు మదీనాకు వలస వచ్చిన తరువాత హజ్రత్ ఖార్జ బిన్ జైద్ గృహములోనే విడిది చేసిరి. వీరు బదర్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ ఖార్జ ఉహద్ యుద్ధములో అతి వీరోచితంగా యుద్ధము చేయుచు అమరులైరి. బాణముల దాడికి గురైరి. వారికి 13 కంటే ఎక్కువ గాయాలయ్యెను. గాయాలతో అచేతనంగా పడి వుండగా వారి వద్ద నుండి సఫ్వాన్ ఉమయ్య వెళ్లెను. అతడు వీరిని గుర్తించి దాడి చేసి వారిని హతమార్చెను. అనంతరం వారి చెవులు, ముక్కు కోసివేసెను. బదర్‌లో అబూఅలీని అనగా నా తండ్రి ఉమయ్య బిన్ ఖల్ఫ్‌ను హతమార్చిన వారిలో ఇతడు కూడ వుండెనని అనెను. కావున ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప అనుచరునలను హతమార్చి నా మనసుకు శాంతి కలిగించుకొనుటకు నాకిప్పుడు అవకాశము లభించెనని అతడు భావించుకొనెను. అతడు హజ్రత్ అబెన ఖౌఖల్, హజ్రత్ ఖార్జ బిన్ జైద్, హజ్రత్ ఔస్ బిన్ అర్ఖమ్‌ను హతమామర్చెను.

హజ్రత్ ఖార్జ, వారి సల్లం చిన్నాన కుమారుడైన హజ్రత్ సాద్ బిన్ రబీ ఇద్దరిని ఒకే సమాధిలో పూడ్చివేసిరి. ఒక కథనము ఇట్లు గలదు. ఉహద్ రోజున హజ్రత్ అబ్బాన్ బిన్ ఉబాదహ్ గట్టిగా ఇట్లు ప్రకటించుచుండెను. ఓ ముస్లిములారా! అల్లాహ్, తమ ప్రవక్తతో కలిసి వుండుము. మీరు మీ ప్రవక్త పట్ల అవిధేయత వహించినందున మీకు ఈ ఆపద వచ్చినది. అతడు మీకు సహకరించునని వాగ్దానము చేసెను. కాని మీరు సహనం వహించలేదు. అనంతరం హజ్రత్ అబ్బాస్ బిన్ ఉబాదహ్ స్వయముగా తమ రక్షక కవచం విడిచిరి. మీకు దీని అవసరం వుందా అని హజ్రత్ ఖార్జ బిన్ జైద్‌ను అడిగిరి. మీరు ఆశించుచున్నదే నేను కూడ ఆశించుచున్నానని ఖార్జ సమాధానమిచ్చిరి. అనంతరం వారు శత్రువుతో పోరాడిరి. ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఏమైన జరిగినచో మా అల్లాహ్ వద్ద మాకెలాంటి సాకు లేదా నిదర్శనము వుండదని హజ్రత్ ఖార్జ అన్నట్లుగా అబ్బాస్ బిన్ ఉబాదహ్ ఉల్లేఖించిరి. హజ్రత్ అబ్బాస్ బిన్ ఉబాదహ్ ను సుఫ్యాన్ బిన్ ఆబ్దె షంస్ సల్మా హతమార్చెను. బాణముల వలన ఖార్జ బిన్ జైద్‌నకు పది గాయాలయ్యెను. హజ్రత్ మాలిక్ బిన్ దుఖ్షమ్ ఉహద్ యుద్ధము రోజున హజ్రత్ ఖార్జ బిన్ జైద్ సమీపము నుండి వెళ్లిరి. హజ్రత్ ఖార్జ గాయములతో అచేతనంగా కూర్చొని వుండిరి. వారికి సుమారు పదమూడు తీవ్రమైన గాయాలయ్యెను. హజ్రత్ ముహమ్మద్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అమరులైన విషయము మీకు తెలియదా అని వారిని హ్రజత్ మాలిక్ అడిగిరి. బదులుగా హ్రజత్ ఖార్జ ఇట్లనిరి. వారు అమరులైనచో నిశ్చయముగా అల్లాహ్ సజీవముగా వున్నాడు. అతడు మరణించడు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశమందించిరి. మీరు కూడ మీ ధర్మము కొరకు యుద్ధము చేయుము. హ్రజత్ ఖార్జకు ఇద్దరు సంతానం. వారిలో ఒకరు జైద్ బిన్ ఖార్జ. వీరు హ్రజత్ ఉస్మాన్ (రజి) గారి ఖిలాఫత్ కాలంలో అమరులైరి. మరొకరు హ్రజత్ హబీబ బిన్త్ ఖార్జ. వీరి వివాహం హ్రజత్ అబూబకర్ సిద్ధిఖ్ (రజి) తో జరిగినది. హ్రజత్ అబూబకర్ (రజి) పరమపదించిన చెందిన సమయంలో వారి శ్రీమతి హ్రజత్ హబీబ నిండు నెలలతో ఉండిరి. అబూబకర్ రజి వారి ద్వారా కుమార్తే జనించునని భావించిరి. ఫలితముగా వారికి కుమార్తేయే జన్మించినది.

ఆన్‌హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో అనుచరుడు హ్రజత్ జియాద్ బిన్ లబీద్ వుండిరి. వీరి తల్లి పేరు ఉమ్రా బిన్త్ ఉబేయిదా అత్రూఫ్. హత్రజ్ జియాద్ గారి కుమారుడు అబ్దుల్లాహ్. ఉఖ్బ సానియాలో 70 మంది అనుచరులతో వారు హాజరై ఇస్లాం స్వీకరించిరి. ఇస్లాం స్వీకరించిన తరువాత వారు మదీనా తిరిగి రాగానే తమ వర్గము బనూ బయాజలోని విగ్రహములను పగలగొట్టిరి. అనంతరం వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అనగా మక్కాకు వచ్చి, అక్కడే వుండిపోయిరి. ఆన్‌హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రస్థానము చేసిన తరువాత వారు కూడ మదీనాకు వచ్చేసిరి. అందుకే జియాద్‌ను ముహాజిర్ అన్సారి అంటారు. అనగా ప్రస్థానము చేసిరి. మరియు అన్సారుగా ఉండిరి. హ్రజత్ జియాద్ బదర్ యుద్ధము, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఆన్‌హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానము చేసి మదీనా చేరినప్పుడు బనూ బయాజ వర్గ వీధి నుండి వెళ్లుచుండగా హ్రజత్ జియాద్ స్వాగతం పలికి, నివాసముండుటకు తమ గృహమును చూపిరి. నా ఒంటెను వీడుము. ఇది తన నివాసమును తానే నిర్ణయించుకొనునని ఆన్‌హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానమిచ్చిరి.

ముహ్రమ్ 9 హిజ్రిలో వారు సల్లల్లాహు అలైహి వసల్లం దానము, జకాత్ వసూలు చేయుటకు విడి విడిగా వ్యక్తులను నియమించిరి. అప్పుడు హజర్‌మౌత్ ప్రాంతములో వసూలు చేయుటకు హ్రజత్ జియాద్‌ను నియమించిరి. హ్రజత్ ఉమర్ కాలము వరకు వారు ఇదే సేవలో కొనసాగిరి. ఈ సేవ నుండి విరమణ పొందిన తరువాత వారు కూఫలో నివాసమేర్పరచుకొనిరి. అక్కడే హిజ్రి 41వ సం॥ మృతి చెందిరి.

చరిత్రలో ఇలా గలదు. హత్రజ్ అబూబకర్ సిద్ధిఖ్ (రజి) గారి ఖిలాఫత్ కాలంలో మార్గభ్రష్టత్వపు అల్లరులు ఉపందుకోని, జకాత్ చెల్లించుటకు నిరాకరించుచున్న సమయంలో అస్కందుకు చెందిన అష్అస్ బిన్ ఖైస్ కూడ మార్గభ్రష్టత్వపు మార్గమును ఎంచుకొనెను. ఆ సమయంలో అతనిని ఎదురించుటకు హ్రజత్ జియాద్‌ను నియమించెను. వీరు అతనిపై దాడి చేయగా, అతడు ఖిలా నహ్రిలో ఆశ్రయం పొందెను. హ్రజత్ జియాద్ ఎంతో కఠినముగా వారిని కట్టడి చేసిరి. చివరికి అతడు విరక్తి చెంది నాతో పాటు మరో తొమ్మిది మందికి రక్షణ కల్పించుచున్నట్లు వాగ్దానం చేసినచో కోట ద్వారములు తెరిచెదనని సందేశమును పంపెను. అందుకు హ్రజత్ జియాద్ ఒప్పందమును వ్రాసి తీసుకరమ్ము నేను దానిపై సంతకం చేసెదనని తెలిపెను. ఆ తరువాత అతడు కోట ద్వారమును తెరచి బయటకు వచ్చెను. ఒప్పంద పత్రమును చూడగా అందులో తొమ్మిది మంది పేర్లు గలవు, కాని అష్అస్ తొందర పాటులో తన పేరును వ్రాయడం మరచిపోయెను. ఫలితముగా అతనిని ఇతర ఖైదిలతో పాటు మదీనాకు పంపడం జరిగింది.

ఆన్‌హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో అనుచరుడు హ్రజత్ ముతిబ్ బిన్ ఉబైద్ వుండిరి. వారికి ఎలాంటి సంతానం లేకుండెను. వారి సోదరుని కుమారుడు వారి ఆస్తికి వారసులుగా నిలిచిరి. హ్రజత్ ముతిబ్ బిన్ ఉబైద్ బదర్, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. వారు యౌముర్రజీలో అమరులైరి. యౌముర్రజీ గూర్చి హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. ఆ రోజులలో 10 మంది ముస్లింలను హతమార్చిరి. ఆ రోజులు ముస్లిముల కొరకు చాలా కఠినమై వుండెను. నలు వైపుల నుండి ఆన్‌హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు భయానక వార్తలు అందుచుండెను. కాని అన్నిటికంటే ఎక్కువ వారికి మక్కా ఖురైషీల వలన భయముండెను. ఎందుకనగా వారు ఉహద్ యుద్ధము వలన మరింత అభయులైరి. ఈ ప్రమాదమును పసిగట్టి వారు హిజ్రి 4వ సం॥ సిఫర్ నెలలో తమ పది మంది అనుచరులను ఒక బృందముగా సిద్ధము చేసి వారిపై అహ్‌సన్ బిన్ సాబిత్‌ను సైన్యాధికారిగా నియమించి, గుప్తముగా మక్కాకు సమీపమునకు వెళ్లి ఖురైషీయుల కదలికలు తెలుసుకొని, వారి సన్నాహాలు, కదలికల గురించి నాకు సమాచారము పంపుచుండుమని వారిని ఆదేశించిరి. ఈ బృందము ఇంకా బయలు దేరక ముందే అజల్, ఖార వర్గముల కొందరు వ్యక్తులు వారి సల్లం వద్దకు చేరుకొని, మా వర్గముల నుండి చాలా మంది ఇస్లాం వైపు ఆకర్షితులైనారు. మమ్ములను ఇస్లాంలో చేర్పించుకొని మాకు ఇస్లాం నేర్పుటకు కొందరు వ్యక్తులను మాతో పంపగలరని వేడుకొనిరి. కదలికలు తెలుసుకొనుటకు సిద్ధము చేసిన బృందమునే ఆన్‌హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో పంపిరి. కాని తరువాత తెలిసిన దాని ప్రకారము వీరు అబద్దీకులై వుండిరి. బనూ లిహ్‌యాన్ ప్రేరేపించినందున వీరు మదీనాకు వచ్చి వుండిరి. వారు తమ నాయకుడు సుఫ్యాన్ బిన్ ఖాలిద్‌ను హత మార్చినందుకు ప్రతీకారము తీర్చుకొనుటకు ఈ పన్నాగం పన్నిరి. అనగా ఈ సాకుతో ముస్లిములు మదీనా నుండి బయలు దేరగా వారిని హతమార్చవచ్చునని వారు భావించిరి. ఇందుకు ప్రతిఫలముగా వారికి చాలా ఒంటెలను బహుమానముగా సమర్పించిరి. అజల్, ఖారహ్‌కు చెందిన ఈ మోసగాళు అస్ఫాన్, మక్కా మధ్యకు చేరిన తరువాత ముస్లిములు మాతో వున్నారు, మీరు రాగలరని బనూ లిహ్‌యాన్‌కు రహస్యముగా సమాచారము పంపిరి. కనుక బనూ లిహ్‌యాన్‌కు చెందిన 200 నవయువకులు, వారిలో 100 మంది గురిగాళ్లను ముస్లిముల వెనుక పంపిరి. రజీ ప్రాంతములో వారిని పట్టుకొనిరి. పది మంది రెండు వందల మందిని ఎలా ఎదురించగలరు. కాని అట్టి సమయంలో కూడ మీరు తమను తాము వారికి అప్పగించుకోమ్మని ఇస్లాం బోధించలేదు. మిమ్ములను చుట్టు ముట్టిన వారితో విరోచితముగా పోరాడుమని ఆదేశించడమైనది. కనుక తక్షణమే ఈ అనుచరులు సమీప పర్వతమెక్కి పోరటానికి సిద్ధమైరి. మేము మిమ్ములను హతమార్చము, మీరు పర్వతము దిగి రావలెనని అబద్ధము అడుటను తప్పుగా భావించని అవిశ్వాసులు ప్రకటించిరి. మీ వాగ్దానముపై మాకెలాంటి


## హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హ్రజత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్ది మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

నమ్మకము లేదని ఆసిమ్ రజియల్లాహు అన్‌హు సమాధానమిచ్చిరి. అనంతరం ఆకాశము వైపు చూస్తూ ఓ అల్లాహ్! నీవు మా స్థితిని చూస్తున్నావు, మా ఈ పరిస్థితి గురించి తమ ప్రవక్తకు సమాచారమివ్వగలవని వేడుకొనిరి. అనంతరం ఆసిమ్ వారి మిత్రులు పోరాడుచు ప్రాణాలర్పించి, అమరులైరి. ఎడుగురు అనుచరులు పోరాడుతూ అమరులైనప్పుడు కేవలం ఖబీబ్ బిన్ అద్ది, జౌద్ బిన్ దస్నా, మరొక అనుచరుడు మిగిలిపోయిరి. అప్పుడు కూడ అవిశ్వాసులు వారిని ప్రాణాలతో పట్టుకోవాలని మేము మిమ్ములను హతమార్చము, మీరు పర్వతము దిగి రావలెనని అవిశ్వాసులు మరల వారిని కోరిరి. కాని ఇప్పుడు సాధారణ స్వభావం గల ముసల్మానులు వారి ఎత్తుగడకు లోనై క్రిందికి దిగి వచ్చిరి. వారు క్రిందికి రావడంతోనే అవిశ్వాసులు వారిపై దాడి చేసి వారిని బంధించిరి. అందుకు ఖబీబ్ మరియు జైద్‌కు (తరువాత చరిత్ర కారులు వారి నామమును అబ్దుల్లాహ్ బిన్‌తారిఖ్ అని పేర్కొనడం జరిగింది.) సహనం నసించినది. ఇది మీ మొదటి వాగ్దాన దిక్కరణ, తరువాత మమ్ములను మీరు ఏమి చేయుదురో అని అరువసాగిరి. అబ్దుల్లాహ్ వారితో వెళ్ళుటకు నిరాకరించిరి. అందుకు అవిశ్వాసులు వారిని లాగుతూ తీసుకొని పోసాగిరి. ఫలితముగా వారికి చాలా గాయాలు అయినాయి. చివరికి అవిశ్వాసులు వారిని అక్కడే హతమార్చి వారిని అక్కడే వదిలి వెళ్ళిపోవడం జరిగింది. ఎందుకనగా వారి ప్రతీకారం తీరినది. ఖురైష్‌లను సంతోష పెట్టుటకు మరియు ధనము పొందాలనే ఆశతో వారు ఖబీబ్ మరియు జైద్‌ను తీసుకొని మక్కాకు వెళ్ళిరి. అక్కడికి చేరుకున్న తరువాత ఖుర్బ్‌కు వీరిని అమ్మివేసిరి. చివరికి ఖబీబ్‌ను హారిస్ బిన్ నౌఫిల్ కుమారులు కొనుగోలు చేసిరి. అందుకు గల కారణం ఖబీబ్ బదర్ యుద్ధములో హారిస్‌ను హతమార్చేను. జైద్‌ను సఫ్వాన్ బిన్ ఉమయ్య కొనుగోలు చేసెను. చివరికి ఈ ఇరువురు కూడ కొంత కాలం తరువాత హతమార్చ బడినారు.

మరొక అనుచరుడు హజ్రత్ ఖాలిద్ బిన్ బకీర్ వున్నారు. హజ్రత్ ఖాలిద్ బిన్ బకీర్, ఆఖిల్, హజ్రత్ ఆమిర్, హజ్రత్ అయాస్ కలిసి దారె అర్ఖమ్‌లో ఇస్లాం స్వీకరించిరి. ఆ నలుగురు సోదరులు దారె అర్ఖమ్‌లో అందరి కంటే ముందు ఇస్లాం స్వీకరించిరి. హజ్రత్ ఖాలిద్ బీన్ బకీర్ మరియు హజ్రత్ జైద్ బిన్ దస్న మధ్య రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సోదర సంబంధము ఏర్పరచిరి. వారు బదర్ యుద్ధము, ఉహద్ యుద్ధములో పాల్గొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ యుద్ధమునకు ముందు వీరిని అబ్దుల్లాహ్ బిన్ హజష్ నాయకత్వంలో ఖురైష్ బృంధాన్ని అడ్డుకోవడానికి పంపిరి. అందులో ఖాలిద్ బిన్ బకీర్ కూడ పాల్గొనెను. వీరు 4వ హిజ్రి సఫర్ మాసంలో 34 సం॥ వయసులో రజీ యుద్ధములో ఆసిమ్ బిన్ సాబిత్, ముర్షిద్ బిన్ అబీ ముర్సిద్ ఘన్వీతో కలిసి అజల్, ఖారహ్ వర్గములతో పోరాడుచుండగా అమరులైరి.

ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా తెల్పిరి. అజల్ మరియు ఖార జాతికి చెందిన ప్రజలు అనుచరులను తీసుకొని రజీ ప్రాంతమునకు చేరుకొనిరి. ఇది అజల్ జాతికి చెందిన ఒక చెలిమతో కూడిన ప్రాంతము పేరు. హిజాజ్ అంచున ఈ ప్రాంతము గలదు. వారు అనుచరులను మోసం చేసిరి. అజల్ జాతిని అనుచరులకు వ్యతిరేకముగా ఉత్సాహ పర్చిరి. ఆ సమయంలో అనుచరులు తమ గుడారంలోనే ఉండిరి. నలువైపుల నుండి ప్రజలు ఖడ్గములతో తమ వైపు రావడంను వారు గమనించిరి. వీరు కూడ విరోచితముగా పోరాడుటకు సిద్ధమైనారు. అందుకు వారు అనుచరులను చూసి మేము మిమ్ములను హతమార్చము, కేవలం మిమ్ములను బంధించి మక్కా వాసులకు అనగా అవిశ్వాసులకు అప్పగించెదమని, ఫలితముగా మేము వారి నుండి ప్రతిఫలమును పొందెదమని తెల్పుచూ దేవునిపై ప్రమాణం చేసిరి. అందుకు హజ్రత్ మసద్ బిన్ అబి మసద్ రజియల్లాహు అనుహు మరియు హజ్రత్ ఆసిమ్ బిన్ సాబిత్ (రజి), హజ్రత్ ఖిలాద్ బిన్ బకీర్ (రజి) లు దేవునిపై ప్రమాణం చేసి చెబుతున్నాము. మేము ఎన్నడు అవిశ్వాసుల వాగ్దానాలను విశ్వసించమని తెల్పుచూ చివరికి ఆ ముగ్గురు విరోచితముగ పోరాడుతూ చివరికి అమరులైరి.

హజ్రత్ అస్సాన్ బిన్ సాబిత్ (రజి) వీరిని గూర్చి ఒక పంక్తిని వ్రాసిరి.

రజీ దర్ఘటణలో నేను కూడ ఇబ్నే తారిఖ్, జైద్, మసద్‌లతో ఉన్నచో ఎంత బాగుండును. ఆశలు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చకున్ననునేను నా మిత్రులు ఖబీబ్ మరియు ఆసిమ్‌లను కాపడుకోగలను. ఒకవేళ నేను ఖిలాద్‌ను పొందిన కూడ కాపడుకునే వాడిని.

వీరు ధర్మ రక్షణ కొరకు, తమ విశ్వాసమును రక్షించుకొనుటకు త్యాగములు సమర్పించి, అల్లాహ్ తఆలా ప్రీతిని పొందిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ ఒక పుస్తకములో అనుచరుల గురించి ఇట్లనిరి.

ఉపకారము చేయువాడు, బాధలను దూరము చేయు అల్లాహ్‌కు కృతజ్ఞతలు, అతని ప్రవక్తపై దురూద్, సలాం ఎందుకనగా మానవులను, జిన్నాతుల ఇమామ్. పవిత్ర హృదయుడు, స్వర్గము వైపు ఆకర్షించువాడు. వారి అనుచరులపై సలాం. వారు విశ్వాస చెలిమ వైపు దాహముతో పరుగెత్తిరి. అంధకార రాత్రులలో విజ్ఞాన, ఆచరణ కాంతితో ప్రకాశితులైరి.

మరొక సందర్భములో ఇలా తెల్పిరి: పగలు యుద్ధ వీరులు, రాత్రుల ఆరాధకులు, ధర్మ నక్షత్రములుగా వుండిరి. తమ విజ్ఞాన, ఆచరణ స్థితులను మెరుగుపరచుకొను, రాత్రుల ప్రార్థనల ప్రమాణములను పెంచుకొను అనుగ్రహము అల్లాహ్ తఆలా మనకు కూడ కల్పించుగాక!.

ఖుత్బా జుమా తరువాత నేనొక పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను. అది గౌ॥ ఇస్మాలీయ్ మాలా ఘూలా ముబల్లిఘ్ సిల్‌సిల యుగాండ గారిది. వారు 25 మే 2018వ తేదీన జుమా నమాజ్‌కు ముందే గుండెపోటుతో 64 సంవత్సరాల వయస్సులో మృతి చెంది తమ స్వచ్ఛమైన దైవాన్ని చేరుకొనిరి. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. ఇస్మాయిల్ మాలా ఘూనా గారు 1954లో యుగాండాకు చెందిన ముకోనో జిల్లాలో జన్మించిరి. వారి తల్లిదండ్రులు ఇరువురు క్రైస్తవులు. కావున వీరు కూడ జన్మత: క్రైస్తవులే. ఇస్మాయిల్ మాలా ఘూనా గారు హాజి షోఅయిబ్ నసీర్ గారి తోడి అల్లుడు. అందుకే వారు తరుచుగా వారిక ఇంటికి వస్తుపోతూ ఉండేవారు. హాజీ షోఅయిబ్ గారి ద్వారనే వారిలో ఇస్లాంను గూర్చి తెలుసుకోవాలనే ఆసక్తి కలగడం ప్రారంభమైనది. చాలా కాలం పాటు వారు ప్రశ్నత్తరాలతో కొనసాగించారు. తరువాత కాలంలో నెమ్మది నెమ్మదిగా వారిపై ఇస్లాం యొక్క వాస్తవికత బహిర్గతమైనది. అలా చివరికి వారు 1978వ సంవత్సరములో బైఅత్ చేసి ఇస్లాంను అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. వారు ఇస్లాంను స్వీకరించిన తరువాత హాజీ షోఅయిబ్ గారితో వారి కోరికను ఈ విధముగా వెల్లడించిరి. బాల్యం నుండే నాకు క్రైస్తవ ఫాద్రిని కావాలనే ఆకాంక్ష ఉండేది.





కాని నేను ప్రస్థుతం ఇస్లాంను స్వీకరించాను. కావున నేను ఇస్లాంకు సేవ చేయుటకు భాగ్యుడనా అని ప్రశ్నించిరి. అందుకు వారు మీరు ఇస్లాంకు సేవ చేయదలచినచో మీ జీవితమును అర్పించవలసి ఉంటుందని తెల్పిరి. ఆ సమయంలో పాకిస్తాన్‌లోని జామియా నుండి విద్యాభ్యాసం పూర్తి చేసుకొని యుగాండాకు చేరుకున్న ముహమ్మద్ అలి ఖాహిర్ గారు అమీర్ జమాఅత్‌గా బాధ్యతలు చేపట్టుచుండిరి. కావున వారు 1980లో మాలా ఘూని గారితో పాటు మరో 5గురు యువకులను పాకిస్తాన్‌కు పంపిరి. ఫలితముగా వారు 1980లో జామియా అహ్మదియ్యా రబ్వా చేరి 1988వ సంవత్సరములో తమ విద్యాభ్యాసంను పూర్తి చేసిరి.

వారి విద్యాభ్యాస కాలంను గూర్చి అప్పటి జామిఅ అహ్మదియ్యా ప్రిన్సిపల్ మీర్ ముహమ్మద్ అమ్మద్ నాసిర్ గారు ఇలా వ్రాసిరి. వారు చదువులో బలహీనముగా ఉన్నను, చాలా మంచి సహాయకులుగా నడుచుకున్నారు. విధేయత గల విద్యార్థి. సాదా స్వభావం గలవారు. ఆరాధకులు. మహోన్నతులను కలుసుకొని, దుఆ చేయమని వేడుకునేవారు. ఎంతో కష్టముగా వారు జామిఅ విద్యాభ్యాసంను పూర్తి చేసిరి. 1984వ సంవత్సరములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహ్ పాకిస్తాన్ నుండి ప్రస్థానం చేసినప్పుడు అప్పటి క్లిష్ట సమయంలో ఎంతో ఉత్సాహముగా, విజ్ఞతతో డ్యూటీలు చేసినారు. ప్రస్థుత ప్రిన్సిపల్ ముబష్షిర్ అయాజ్ గారు ఇలా వ్రాసిరి. మేము జామిలో కలసి మేలసి ఉండేవారము. ఎంతో పుణ్యస్వభావం, మౌన లక్షణం గలవారు. ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలు సల్పు జామిఅ విద్యార్థుల జాబితాలో వీరి నామము కూడ గలదు. విధేయత వీరి ప్రత్యేక లక్షణం. పుట్‌బాల్ ఆటను ఎంతో ఇష్టపడేవారు. జట్టు సభ్యులలో ఒకరిగా వీరిని భావించేవారు. జామియా విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తరువాత 1988వ సంవత్సరములో ముబల్లిఘ్‌గా వీరు యుగాండాలో నియమితులైరి. అనేక జమాఅత్‌లలో వీరు సేవలందించిరి. 2007లో ఇద్దరు యుగాండా ముబల్లిఘ్‌లతో పాటు వీరు పాకిస్తాన్ కు వెళ్ళిరి. అక్కడ వారికి యుగాండా భాషలో పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదమును పు:న పరిశీలించు భాగ్యము లభించినది. 3 నెలలోనే వారు ఆ బాధ్యతను పూర్తి చేసిరి. జామిఅ కాలంలో విజ్ఞాన పరంముగా వెనుకబడి ఉన్ననను, తరువాత కాలంలో వారు విజ్ఞాన మైదానంలో చాలా ముందుకు వెళ్ళడం జరిగింది. వీరికి ప్రచారం చేయాలనే ఆకాంక్ష చాలా గలదు. వారి ప్రచారం వలన అనేకులు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. సైకిల్‌పైనే చాలా దూర ప్రాంతాలకు వెళ్ళి వీరు ప్రచారం చేసేవారు. ఒకరోజు వారు ప్రచారం కోసం వెళ్ళగా వారి శ్రీమతి పరమపదించిరి. సంప్రదింపులకు ఎలాంటి సాధానాలు లేకుండెను. ప్రచారం నుండి తిరిగి వచ్చేనాటికి భార్య పరమపదించినట్లు, సమాధి చేయబడినట్లు తెలిసింది. జీవితమంతయు ఎంతో సాధారణముగా జీవించారు. ఎంతో సున్నత హృదయులు. సానుభూతి కలవారు, కరుణా స్వభావం గలవారు. పేదల, నిస్సహాయులకు ఎంతో అండగా నిలిచేవారు. ఖిలాఫత్ పట్ల ఎంతో అభిమానంను కల్గి ఉండేవారు. ఖలీఫ గారి ప్రతి ఆదేశమును పాటించాలని భావించేవారు. ఆఫ్రికా ప్రజలలో, అక్కడి ముబల్లిఘ్‌లలో, జీవిత సమర్పితులలో ఈ విశిష్టతను ప్రత్యేకించి నేను చూశాను.

మొదటి భార్య మరణం తరువాత వీరు మరల వివాహం చేసుకున్నారు. ఆ తరువాత కొంత కాలానికి మూడవ వివాహం కూడ చేసుకున్నారు. వీరు తమ జ్ఞాపకముగా ఇద్దరు భార్యలను, తొమ్మిది మంది పిల్లలను వదిలి వెళ్ళడం జరిగింది. అల్లాహ్ తాలా వారికి స్వర్గంను ప్రాప్తించుగాకా!, తన కరుణా, దయను వారిపై కురిపించుగాకా!, వారి సంతానంను కూడ జమాఅత్‌కు మరియు ఖిలాఫత్‌కు అనుసందానము చేయుగాకా!. (ఆమీన్).

**ఈ ఆజ్ఞను పాటించండి, కనీసం ఒకమారు ప్రసంగమును వినండి, చూడండి. సమయప్రధాత ప్రసంగమును స్వయముగా ఆలకించండి.**

సయ్యదిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబేహ్ రహ్మహుల్లాహు తాలా 1998,మే 3 న బెల్జియం దేశపు వార్షిక బహిరంగ సమావేశంలో తమ ప్రసంగములో ఇలా తెల్పిరి:మరోమారు ఆదేశించునది ఏమనగా స్వయంగా నా ప్రసంగమును ఆలకించండి. అల్లాహ్ తాలా ఎవరికైతే స్థోమతను కల్పించాడో వారు తప్పక డిష్ అంటిన ఏర్పటు చేసుకొనగలరు. మరియు ఏచోట నుండి ప్రసారమైనను స్వయముగా ఆ ప్రసంగమును వినండి. దాని వలన మీ హృదయంలో స్వచ్ఛమైన మార్పు ఏర్పడుతుంది. వాస్తవము ఏమనగా: చాలా మంది ధర్మపండితులు మనోఉల్లాసం కల్గించే ఉపన్యాసములు ఎన్నిచేసినను అహ్మదీయుల చెవులు మాత్రం నా ఉపన్యాసం వినుటకే అలవాటు పడినవి. ఏవిధముగానైతే నా పిలుపును ఆచరిస్తారో, ఆవిధముగా మరే పండితుని పిలుపుపై ఆచరించడంలేదు. నావచనములు ప్రాధాన్యత కల్గినవని నేను భావించడం లేదు, కాని మీరు నా వచనములకు ప్రాధాన్యతను ఇస్తున్నారు.అందుకే మిమ్ము ఉపదేశించుచున్నాను. స్వయంగా మీరు ఆ వచనములను వినండి, చూడండి. మీలో తప్పక మార్పు కల్గుతుంది. మేము అనుభవంతో చెబుతున్నాము ఇంగ్లాండ్‌కు చెందిన చాలా కుటుంబాలు మురబ్బి గారు ప్రసంగ సారంశమును వినిపిస్తున్నాడు, ఆ ప్రసంగము మన వరకు చేరుతుంది, దానిని విన్నచో సరిపోతుంది, దానినే వినెదము అని భావించేవారు. కాని ఎప్పుడైతే వారి గృహాలలో అంటీన ఏర్పాటు చేసుకొని,వారందరు స్వయముగా నాప్రసంగమును వినడం ప్రారంభించారో వారిలో పుర్తిగా మార్పు కల్గినది. వారిలో చాలా మంది నేడే మేము అహ్మదియులమైనట్లుగా అనుభూతి చెందుచున్నామని నాకు ఉత్తరములు వ్రాయుచున్నారు. అమెరిక, కెనడ, ఇతర దేశాలలో నివసించే అహ్మదీయులందరి పరిస్థితులు ఇలానే గలవు. వారు ఇంతకు పూర్వము మరేదో భావించేవారు. కాని ఏవిధముగానైతే నేను శ్రమిస్తు మీకు శిక్షణ ఇచ్చుచున్నానో, అల్లాహ్ దయానుగ్రహములతో ఖురాను, హదీసుల విజ్ఞానాన్ని మీకు అందిస్తున్నానో, హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ఎంచుకొని మీముందు ప్రవేశపెడుచున్నానో, ఇదంతయు నా కర్తవ్యము. నాకే అల్లాహ్ ఈ అనుగ్రహమును ప్రసాదించుచున్నాడు. ఎందుకనగా అతడు నన్ను అహ్మదీయులకు అధిపతిగా ఎంచుకొనెను. ఇది అతని బాధ్యతయే, నేను స్వయంగా ఏమి చేయలేను. అతడే నా వచనములలో ఈ ప్రభావాన్ని కల్పించినాడు, అందుకే మీరు వినుటకు,దానిపై ఆచరించుటకు సిద్దముగా నున్నారు. కావున ఒకమారు ప్రయత్నించి చూడండి.

ఒకవేళ మీలో స్వయంప్రతిపత్తిగా ప్రసంగాలు వినే అలవాటు ఆరంభమైనచో, జమాత్ చేసిన ఏర్పాట్ల వలన, లేదా స్వయంగా చేసుకొనిన ఏర్పాటు వలన గాని, ప్రతి అహ్మదీయ యువకుడు, వృద్దుడు, స్త్రీలు, పురుషులు, బాలబాలికలు అందరు కనీసం వారంలో ఒకమారు ఎం.టి.ఎ ద్వారా ప్రయోజనం పొందినచో, వారమంతయు ఎం.టి.ఎ చూడమని ఆదేశించను, కేవలం ఒకమారు ప్రయోజనం పొందినచో, వారమంతయు దాని అనుభూతి మీకు కల్గుతుంది. అందుకే ఈ ఆజ్ఞను ఒకమారు తప్పక శిరసా వహిస్తు జుమా ప్రసంగమును చూడండి, వినండి.

**(బెల్జియం వార్షిక బహిరంగ సభ 3 మే 1998)**


**నూరుల్ ఇస్లాం వేళలు**

ప్రతి రోజు ఉ॥ 9:00 నుండి రాత్రి 11:00 వరకు

ప్రతి శుక్రవారము సెలవు

టోల్ ఫ్రీ నెంబర్ : 1800 3010 2131

ఈ టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించుచు జమాఅతే అహ్మదియ్యాను గూర్చి వివరములు తెలుసుకోగలరు.

web: www.alislam.org,
www.ahmadiyyamuslimjamaat.in

# జుమా ప్రసంగము

మా కొరకు ఈ ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకే (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. అతడు అల్లాహ్ ఇట్లనెను. నేను కోరిన వానికి విధించునది నా శిక్ష. ప్రతి దానిని ఆవరించియున్నది నా అనుగ్రహము. కనుక నేను దానిని (అనుగ్రహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు, దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్యమొనరింతును.

ఈ శిక్ష కాలం కూడ ఒక విధముగా దేవుని కరుణా స్వభావంతో కూడినదే. కాని అల్లాహ్ అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత కూడ. అతడు తన అనుగ్రహము, క్షమాగుణపు చద్దరు కప్పి మనలను లెక్కలు చేయకుండానే క్షమించవచ్చును. కాని నేను ధర్మమును పాటించువారిని, జకాత్ చెల్లించువారిని, అల్లాహ్ తఆలా ఆదేశములను వాటి హక్కు చెల్లించుచు పాటించేవారిని, నమ్మకముతో ఆచరించేవారిని, అల్లాహ్ తఆలా సూక్తులను పూర్తిగా నమ్మేవారిని తప్పక వారి హక్కుగా నా అనుగ్రహ చద్దరులో చేర్చుకుందునని తెలిపెను.

అల్లాహ్ తఆలా అనుగ్రహము నిశ్చయముగా ఉపకారులకు దగ్గరగా వున్నది. నిబంధనలన్నిటిని పాటించుచు తమ పనులు చేసేవారే ఉపకారులు. ధర్మ నియమములను పూరించువారు, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించువారు, అల్లాహ్ తఆలా సంకేతములను పూర్తిగా విశ్వసించేవారు, అల్లాహ్ తఆలా ముందు మోకరిల్లు వారికి అల్లాహ్ తఆలా అనుగ్రమము లభించును. కనుక అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుచు, ధర్మమును ఆచరించుచు, విశ్వాసములో సంపూర్ణులగుటకు శతవిధాలా కృషి చేయవలెను. అప్పుడే మానవుడు విశ్వాసుడు అనబడును.

దైవభీతి సూక్ష్మ మార్గములను అనుసరించుటలోనే మానవుని ఆధ్యాత్మిక అందము గలదు. దైవభీతి సూక్ష్మ మార్గములనగా ఆధ్యాత్మిక అందమైన నిర్మలమైన గుర్తులు, చూడచక్కని మార్గములే. సాధ్యమైనంత వరకు అల్లాహ్ తాలా యొక్క న్యాసములను, విశ్వాస వాగ్దానములను పూర్తి చేయుటకు ప్రయత్నించినచో, అదే విధముగా తల నుండి పాదముల వరకు ఎన్ని అవయవములు గలవో అనగా కన్నులు, చెవులు, ముక్కు, చేతులు, కాళ్ళు, ఇతర అవయవాలు బహిర్గతముగా, హృదయము, శక్తి సామర్థ్యములు, గుణగణాలు మొదలైన అంతర్గత అవయవాలను సాధ్యమైనంత వరకు సరైన సమయములో సరైన చోట ఉపయోగించుటకు ప్రయత్నించాలి. అనవసరపు చోటుల నుండి దూరముండవలెను. వాటి గోప్య కర్మల నుండి అవగాహనను కల్గి ఉండాలి.

వహీద్‌లో వాస్తవానికి ఎలాంటి వాగ్దనము ఉండదు. అల్లాహ్ తాలా కేవలం తన పవిత్రత వలన దోషిని శిక్షించుటను కోరుకొనును. ఆ సమయంలో దోషి తోబా, ఇస్తిగ్ఫార్ చేయుచూ ప్రాదేయపడినచో అతని కరుణ అతని శిక్షపై ఆధిక్యతను చాటును. ఫలితముగా అతని ఆవేశం అతనిలో కనుమరుగైపోవును. ఈ అర్థమే ఈ సూక్తిలో ప్రస్తావించడమైనది. అనగా అజాబి ఉసీబు బిహి మన్ అషాఆ వ రహ్మతి వసియత్ కుల్ల షైయిన్ (ఆరాఫ్ : 57) అనగా కరుణా ఆవేశంపై ఆధిక్యతను చాటును.

ఈ ప్రాథమిక అంశము ఎల్లప్పుడు మన ముందు ఉండవలెను. నా కరుణా విశాలమైనది, అన్నింటిపై ఆవహించి ఉన్నదని అల్లాహ్ తాలా తెల్పినాడు, కావున మనకు ఇష్టము వచ్చినట్లు చేద్దాము. ఆ తరువాత అల్లాహ్ తాలాను కరుణించమని వేడుకుండాము అని ఆలోచించడం సరికాదు. తనవైపు వచ్చు వారి కోసం, తన ఆదేశాలను పాటించువారి కోసం, అతనిని క్షమాపణలు యాచించు వారి కోసమే అల్లాహ్ తాలా తన కరుణను ప్రత్యేకించినాడు.

**సయ్యిద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 08 జూన్ 2018 ( 08 ఎహ్సాన్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

وَاكْتُبْ لَنَا فِيْ هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَآ اِلَيْكَ ؕ قَالَ عَذَابِيْٓ اُصِيْبُ بِهٖ مَنْ اَشَآءُ ۚ وَرَحْمَتِيْ وَسِعَتْ كُلَّ شَيْءٍ ؕ فَسَاَكْتُبُهَا لِلَّذِيْنَ يَتَّقُوْنَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَالَّذِيْنَ هُمْ بِاٰيٰتِنَا يُؤْمِنُوْنَ ۝

అనువాదము: మా కొరకు ఈ ప్రపంచములో కూడ, పరలోకములో కూడ పుణ్యమును వ్రాయుము. నిశ్చయముగా మేము నీ వద్దకే (క్షమాపణ కోరుచు) వచ్చిన వారము. అతడు అల్లాహ్ ఇట్లనెను. నేను కోరిన వానికి విధించునది నా శిక్ష. ప్రతి దానిని ఆవరించియున్నది నా అనుగ్రహము. కనుక నేను దానిని (అనుగ్రహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు, దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్యమొనరింతును.

పై సూక్తిలో తెల్పినట్లుగా తమ దాసులపై అల్లాహ్ తఆలా ఉపకారములు విచిత్రమైనవి. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేసినాడు. అతని అనుగ్రహము అన్నిటిని ఆవరించియున్నది. రహ్మత్ అనగా నిర్మలమగుట, అనుగ్రహించుట, అనుగ్రహము అధికమగుట. అనగా అల్లాహ్ తఆలా తన దాసులతో నిర్మలము, క్షమాగుణముతో అంతులేకుండా వ్యవహరించును. అల్లాహ్ తఆలా అనుగ్రహ భావము, ఈ వ్యవహారము ఎంత ఎక్కువున్నదనగా ప్రతి వస్తువును ఆవరించివున్నది. అతని అనుగ్రహములో రహ్మానియ్యత్, రహీమియ్యత్ రెండూ వున్నవి. అతని రహ్మానియ్యత్ అనగా అడగకుండానే అనేక వస్తువులను ప్రపంచములో మానవుని కొరకు పుట్టించెను. రహీమియ్యత్ అనగా అల్లాహ్ తఆలా హక్కులు చెల్లించేవారికి, అతని ఆదేశములను పాటించేవారికి, అతని ముందు మోకరిల్లే వారికి కలిగించును. అల్లాహ్ తఆలా ఇట్లనెను. దాసులను శిక్షించుట నా ఉద్దేశము కాదు. నరకమునకు గురి చేసి శిక్షించవలసినచో మానవున్ని ఎందుకు పుట్టించినాడని కొందరికి చాలా అపోహ కలుగును. ఇది నా ఉద్దేశము కాదని అల్లాహ్ తఆలా అనెను. తమ తప్పుడు పనులలో హద్దులు దాటిన వారు నా నరకము, శిక్షకు అర్హులౌతారు. కాని నా ఈ నరకము కూడ తాత్కాలికమైనదే. సంస్కరణ కొరకే. తుదకు ఒకప్పుడు నరకవాసులు కూడ నా విశాల అనుగ్రహముతో భాగము పొందుదురు. వారి శిక్ష అంతమగును. నరకపు శిక్ష కూడ వారి తప్పుడు పనుల వలనే లభిస్తుంది. తరువాత అది వారి సంస్కరణకు కారణముగా నిలుచును. ఒక రకముగా చూసినచో ఈ శిక్ష కూడ ఒక విధమైన సంస్కరణయే. ఈ శిక్ష కాలం కూడ ఒక విధముగా దేవుని కరుణా స్వభావంతో కూడినదే. కాని అల్లాహ్ అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత కూడ. అతడు తన అనుగ్రహము, క్షమాగుణపు చద్దరు కప్పి మనలను లెక్కలు చేయకుండానే క్షమించవచ్చును. కాని నేను ధర్మమును పాటించువారిని, జకాత్ చెల్లించువారిని, అల్లాహ్ తఆలా ఆదేశములను వాటి హక్కు చెల్లించుచు పాటించేవారిని, నమ్మకముతో ఆచరించేవారిని, అల్లాహ్ తఆలా సూక్తులను పూర్తిగా నమ్మేవారిని తప్పక వారి హక్కుగా

నా అనుగ్రహ చద్దరులో చేర్చుకుందునని తెలిపెను.

ధార్మికతను పాటించేవారిని, జకాత్ చెల్లించేవారిని, అల్లాహ్ తాలా ఆదేశాలను తూచ తప్పక ఆచరించేవారిని, నమ్మకముతో నడుచుకొనువారిని, అల్లాహ్ తఆలా సూక్తులను విశ్వసించేవారిని తప్పకుండా నా కరుణామయమైన దుప్పటిలో చేర్చుకుందునని ఇది వారి హక్కు అని అల్లాహ్ తాలా తెలిపెను.

మరో చోట ఇట్లనెను. إِنَّ رَحْمَتَ اللّٰهِ قَرِيْبٌ مِّنَ الْمُحْسِنِيْنَ ○ (అల్ ఆరాఫ్: 57) అనగా అల్లాహ్ తఆలా అనుగ్రహము నిశ్చయముగా ఉపకారులకు దగ్గరగా వున్నది. నిబంధనలన్నిటిని పాటించుచు తమ పనులు చేసేవారే ఉపకారులు. ధర్మ నియమములను పూరించువారు, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించువారు, అల్లాహ్ తఆలా సంకేతములను పూర్తిగా విశ్వసించేవారు, అల్లాహ్ తఆలా ముందు మోకరిల్లు వారికి అల్లాహ్ తఆలా అనుగ్రమము లభించును. కనుక అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించుచు, ధర్మమును ఆచరించుచు, విశ్వాసములో సంపూర్ణులగుటకు శతవిధాలా కృషి చేయవలెను. అప్పుడే మానవుడు విశ్వాసుడు అనబడును. అల్లాహ్ తాలా ఆదేశాలను బాధ్యతతో ఆచరించువారికి, అందుకు అనుగుణముగా నడుచుకొనువారికి అల్లాహ్ తాలా అనుగ్రహము లభించునను అంశం నుండి పూర్తి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. ఒకవేళ మీరు పై విధముగా నడుచుకున్నచో నా అనుగ్రహపు దుప్పటి మిమ్ముకూడ తనలో చేర్చుకొనని అల్లాహ్ తాలా తనపై విధిగావించుకున్నాడు. వారికోసం వ్రాసి పెట్టుకున్నాడు. మన దైవం ఎంతటి కరుణామయుడు, దయాసాగరుడు. మనము కేవలం అల్లాహ్ తాలా యొక్క భక్తులము. భక్తుడు ఏవిధముగా తన ఆరాధ్యునిపై హక్కును కల్గి ఉండును. కాని ఆ భూమ్యాకాశముల యజమాని ఇలా తెల్పుచున్నాడు. ఒకవేళ మీరు ధార్మితకను అనుసరించినచో, నా ఆదేశాలను పాటించినచో, నా సంకేతములను విశ్వసించినచో నిశ్చయముగా నా అనుగ్రహమునకు మీరు వారసులగుదురు. ఇక్కడ అల్లాహ్ తఆలా మొదటి విషయము దైవభీతి తెలిపెను. వాస్తవానికి దైవభీతిని సరిగ్గా అర్థము చేసుకున్నచో ఇతర పుణ్యములన్నియు దాని పరిధిలోకే వచ్చును. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి.

" దైవభీతి సూక్ష్మ మార్గములను అనుసరించుటలోనే మానవుని ఆధ్యాత్మిక అందము గలదు. దైవభీతి సూక్ష్మ మార్గములనగా ఆధ్యాత్మిక అందమైన నిర్మలమైన గుర్తులు, చూడచక్కని మార్గములే. సాధ్యమైనంత వరకు అల్లాహ్ తాలా యొక్క న్యాసములను, విశ్వాస వాగ్దానములను పూర్తి చేయుటకు ప్రయత్నించినచో, అదే విధముగా తల నుండి పాదముల వరకు ఎన్ని అవయవములు గలవో అనగా కన్నులు, చెవులు, ముక్కు, చేతులు, కాళ్ళు, ఇతర అవయవాలు బహిర్గతముగా, హృదయము, శక్తి సామార్థ్యములు, గుణగణాలు మొదలైన అంతర్గత అవయవాలను సాధ్యమైనంత వరకు సరైన సమయములో సరైన చోట ఉపయోగించుటకు ప్రయత్నించాలి. అనవసరపు చోటుల నుండి దూరముండవలెను. వాటి గోప్య కర్మల నుండి అవగాహనను కల్గి ఉండాలి. (తప్పుడు పద్ధతులను అనుసరించకుండా వాటిపై దృష్టిని కేంద్రీకరించాలి. మనకు తెలియకుండా జరుగే పరిణామాల పట్ల మానవుడు ఎల్లప్పుడు జాగ్రతగా ఉండాలి. అప్పుడే వారు సరైన ధార్మికతను అనుసరిస్తున్న వారగుదురు. అప్పుడే వారు అల్లాహ్ తాలా ఆదేశాలను సక్రమమైన పద్ధతిలో ఆచరించగలరు.) అదే విధముగా భక్తుల హక్కులను చెల్లించు విషయములో కూడ అందుకు పోటిగా నిర్వహించవలెను. అందుకు తగిన మార్గమును అనుసరించాలి. ఆ మార్గముతోనే అన్ని రకాల ఆధ్యాత్మిక సౌందర్యములు అనుసంధానమై ఉన్నవి. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో దైవభీతిని దుస్తులుగా పేర్కొనెను. 'లిబాసుత్తఖ్వా' అను పదము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. ఇందులో గల సంజ్ఞ ఏమనగా ఆధ్యాత్మిక అందము, ఆధ్యాత్మిక సౌందర్యము దైవభీతితోనే ఏర్పడును. అల్లాహ్ తఆలా సకల న్యాసములు, విశ్వాస ప్రతిజ్ఞ, ప్రాణుల సమస్త న్యాసములు, ప్రతిజ్ఞను సాధ్యమైనంత వరకు గౌరవించవలెను. అనగా వాటి సూక్ష్మాతి సూక్ష్మ కోణములను కూడ శతవిధాలా పాటించవలెను."

(జమీమా బరాహీనే అహ్మదియ్య భాగం 5, రూహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 209-210)

దాని అతి సూక్ష్మాంశాలను కూడ మానవుడు తనకు సాధ్యమైనంత వరకు ఆచరించుటకు ప్రయత్నించవలెను. తనకు శక్తి సామార్థ్యములు ఉన్నంత వరకు వాటిని అనుసరించుటకు ప్రయత్నించవలెను.

ఈ ప్రమాణమును మానవుడు పొందినచో అల్లాహ్ తఆలా అనుగ్రహము దాసునిపై హక్కుగా ఏర్పడును. అనగా అల్లాహ్ తాలా స్వయముగా తనపై ఈ విధిని నియమించుకొనును. నేను చెప్పినట్లు హక్కుగా అల్లాహ్ తఆలాతో ఏమైనా తీసుకొనుటకు మానవునికి సాధ్యము కాదు.

మిగిలిన రమజాన్ చివరి వారములో మనమున్నాము. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. రమజాన్ మాసము వచ్చినప్పుడు స్వర్గ ద్వారములు తెరువబడుతాయి, నరక ద్వారములు మూయబడుతాయి. షైతాన్ బంధించబడుతుంది.

(సహీ ముస్లిం, కితాబు స్సియామ్, బాబ్ ఫజల్ షహర్ రమజాన్‌హదీస్: 2495).

దీని నుండి కూడ విశ్వాసులే ప్రయోజనము పొందుతారు. సరియైన రీతిలో విశ్వసించేవారు, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించువారే ప్రయోజనము పొందగలరు. షైతాన్ అనుచరులు ఈ మాసంలో కూడ తమ దుష్కార్యముల నుండి దూరముండరు. ప్రపంచములో అనంతమైన దుర్మార్గం గలదు. నిర్లజ్జ సర్వ సాధారణమై పోయింది. రమజాన్ మాసంలో కూడ నిలువరింప బడడం లేదు. అందుకే ఈ శుభవార్త కేవలం విశ్వాసులకే చెందుతుంది. ధార్మికతను అనుసరించువారికే వర్తిస్తుంది. అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందు వారికి మిక్కిలి అనుగ్రహము లభించునని తెల్పునది. కావున దీని నుండి ప్రయోజనం పొందుము. అల్లాహ్ హక్కులను చెల్లించుటకు ప్రయత్నించుము. అతని ఆదేశాలను పాటించుటకు ప్రయత్నించుము. ఆ హక్కును చెల్లించు విషయమును గూర్చి మనకు శ్రద్ధ కల్పించు మరో సందర్భమున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. విశ్వాస నియమములను పాటించుచు, పుణ్యమునాశించుచు రమజాన్ రాత్రులలో లేచి నమాజ్ చదివిన వారి గత పాపములు క్షమించబడును.

(సహి బుఖారి, కితాబుల్ ఈమాన్, బాబ్ సౌమ్ రమజాన్, హదీస్ 38)

అల్లాహ్ తాలా యొక్క విశాల కరుణ నుండి ప్రయోజనం పొందు మరొక దృశ్యం ఏమనగా మీరు ప్రయత్నించినచో ఎన్ని రెట్లు నేను మీకు పెంచి ఇచ్చెదనో తెలిస్తుంది. ఏ ఏ మార్గలలో అతని రహ్మానియ్యత్, రహీమియ్యత్, రహ్మత్ బహిర్గతమవుతుందో తెలుస్తుంది. ఈ రోజులను సద్వినియోగం చేసుకున్న వారు అదృష్టవంతులు. ఈ చివరి రోజులలో లైలతుల్ ఖదర్‌ను అన్వేషించాలని అల్లాహ్ తఆలా మనకు సూచించుట కూడ మన అదృష్టమే. భక్తున్ని తన సామిప్యనంకు చేర్చుకొను విషయము వైపు శ్రద్ధ కల్పించుటక కూడ అతని అనుగ్రహమే అనబడుతుంది. ఇది కూడ అతని విశాల కరుణాయే.

మరొక హదీస్‌లో ఈ విధముగా గలదు. రమజాన్ మాసపు మొదటి దశకం అనుగ్రహభరితమైనది. రెండవ దశకం పాపవిమోచన పూరితమైనది, చివరి దశకం నరాగ్ని నుండి రక్షించునది.

(కంజులే ఆమాల్ సంపుటి 8, పుట 463, హదీస్ 13668)

రమజాన్ మాసంలో మానవుడు ఉపవాస దీక్షను పాటిస్తూ, అల్లాహ్ తాలా ఆదేశములను గతములో కన్న అధికముగా ఆచరిస్తూ, తన ఆరాధనలను పెంచుకొంటూ, తన ధార్మికతలో వృద్ది చెందుతూ ఉన్నచో మానవుడు తప్పకుండా అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహపు దుప్పటిలోకి గతంలో కన్న ఎక్కువగా చేరుకొనును. ఎందుకనగా అల్లాహ్

తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. భక్తుడు నా కోసం ఉపవాస దీక్షను కొనసాగించినప్పుడు, ఈ మాసంలో అతనికి అనుమతిగల కొన్ని పనులను నా కోసం విడిచి పెట్టినప్పుడు అలాంటి ఉపవాస దీక్షను పాటించు వారి ప్రతిఫలమును స్వయముగా నేను అవుతాను.

(సహి బుఖారి, కితాబ సౌమ్, బాబ్ హల్ యకూల్ ఇన్ని సాయిమున్ హదీస్ 1904)

అల్లాహ్ తాలాయే స్వయముగా ప్రతిఫలముగా లభిస్తున్నప్పుడు పాపవిమోచన మార్గం సుగమం అవును. పాపవిమోచన మార్గం సుగమం అయినచో, అల్లాహ్ తాలా క్షమించినప్పుడు, మన్నించినప్పుడు, నరాగ్ని నుండి కూడ వారు మోక్షము పొందుతారు. నరకం నుండి కాపాడబడతారు. ఈ ప్రాపంచిక నరకం నుండి, ప్రళయకాలపు నరకం నుండి కూడ కాపాడబడతారు. అందుకు నిబంధన కేవలం స్వచ్ఛమైన సంకల్పముతో కేవలం అల్లాహ్ కోసమే ఉపవాస దీక్షను పాటించవలెను. అందుకు అనుగుణముగా నడుచుకోవాలి. తరువాత ఈ నడవడిక జీవితపు భాగముగా మారవలెను. అప్పుడు అల్లాహ్ తాలా అనుగ్రహపు దుప్పటిలో శాశ్వతముగా చేరబడుతారు.

అల్లాహ్ తఆలా కరుణ రమాజన్ మొదటి పది రోజుల వరకు పరిమితం కాక మొదటి పది రోజుల నుండి రెండవ పది రోజులలో కూడ ప్రవేశించుచున్నది, రెండవ పది రోజుల నుండి మూడవ పది రోజులలో కూడ ప్రవేశించుచున్నది. మానవుడు ధర్మమును విశ్వాస పటిష్టతతో పాటించినంత వరకు శాశ్వతంగా అతని వెంట వుండును. ఇదే విధముగా అతని క్షమాగుణము కేవలం మధ్య పది రోజుల వరకే పరిమితం కాక రమజాన్ చవిరి వరకు, దానిని దాటి కూడ అది కొనసాగును. మానవుని జీవితం ఉన్నతం వరకు కొనసాగుతు ఉండును. అల్లాహ్ తాలా శిక్ష నుండి కాపాడబడుటకు కారణమగును. నరకము నుండి దూరముండుట అనగా కేవలం ఈ పది రోజులలోనే దూరముండక అల్లాహ్ తఆలా అనుగ్రహముతో లబ్ధి పొందుచు, అల్లాహ్ తఆలాతో క్షమాపణ కోరుచు రమజాన్ దాటిన తర్వాత కూడ నరకము నుండి దూరముండును. రమజాన్ తరువాత మానవుడు ప్రాపంచికముపై పడిపోయినచో, ధర్మమును వీడినచో, అల్లాహ్ తాలా ఆదేశములను పాటించుటలో నిర్లక్ష్యము వహించినచో, విశ్వాస బలహీనత ప్రదర్శించినచో, అల్లాహ్ తాలా సంకేతములను లేక్క చేయనిచో మానవుడు తన చుట్టు రక్షణాత్మక కోట నిర్మించుకొని దానిని స్వయముగా బద్దలు కొట్టుటయే అగును. అందుకే ఈ రమజాన్ మాసం అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని పొందుటకు, గతంలో కన్న ఎక్కువగా పొందుటకు అల్లాహ్ తాలా ఒక ఆధారముగా చేసెను. అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందుటకు ఒక అవకాశమును కల్పించెను. అంతేగాని అల్లాహ్ తఆలా అనుగ్రహము కొన్ని రోజల వరకు పరిమితం కాదు, అతని క్షమాగుణము కూడ కొన్ని రోజుల వరకు పరిమితం కాదు, అతని నరకము నుండి మోక్షము కూడ పరిమితం కాదు.

కావున ఈ విషయమును మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. మనము ఏ విధముగా అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందగలము?, దాని వాస్తవికత ఏమిటి? ఏ విధముగా మనము అల్లాహ్ తాలా అనుగ్రహమునకు భాగస్వాములము కాగలము?. ఏ విధముగా అల్లాహ్ తాలా మనలను తన కరుణా ప్రపూర్ణ దుప్పటిలో చేర్చుకొనును? లేదా మన కర్మలకు అతడు ఏ విధముగా అధిక ప్రతిఫలములను అందించును? ఏ విధముగా అతడు మనలను క్షమించును?, ఏ విధముగా మనము అతని క్షమాపణలను పొందగలము? ఏ విధముగా మనము అతని అనుగ్రహములను శాశ్వతముగా పొందగలము? అను విషయమును గూర్చి ఈ కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అడుగడుగున మనకు మార్గదర్శనం చేయడమైనది.

నేను పఠించిన ఈ సూక్తుల వివరణలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఇట్లనెను. "నేను కోరిన వానిని శిక్షింతును. నా అనుగ్రహము ప్రతి వస్తువును ఆవరించివున్నది. అన్ని రకాల అన్యారాధన, అవిశ్వాసము, దుష్కర్మల నుండి దూరముండుచు, జకాత్ చెల్లించువారికి, మా సంకేతములను విశ్వసించేవారికి నా అనుగ్రహమును వ్రాయుదును. "

(బరాహీనే అహ్మదియ్య, భాగము 4, సంపుటి1, పుట 564)

ఇక్కడ ధర్మమును మూడు పదములలో వారు వివరించిరి. అన్యారాధన నుండి దూరముండుట, అవిశ్వాసము నుండి దూరముండుట, దుష్కర్మల నుండి దూరముండుట. నేడు అడుగడుగున అశ్లీల సామాగ్రి గలదు, అనవసర, వృథా వస్తువులు గలవు, టి.వి., ఇంటర్నెట్, మీడియా మొదలగు వాటిలో కూడ అశ్లీలత గలదు. కావున అనవసర, వృథా కార్యక్రమముల నుండి తమను తాము కాపాడుకోవడం కూడ అల్లాహ్ తాలా అనుగ్రహమును స్వీకరించుటకు ఆధారమగును. ఈ రమజాన్ మాసంలో ఉపవాస దీక్షను కొనసాగించుటకు ఉదయం తొందరగా నిద్ర లేవవలసి వస్తుంది. రాత్రివేళలో ఇతర కార్యక్రమాలు గలవు. అందుకే అధికులు బహుశా ఈ రోజులలో వీటిని చూచుటకు సమయం కేటాయించరు. వ్యర్థ కార్యక్రమాల వైపు మనస్సును కేంద్రీకరించరు. లేదా వాటి నుండి దూరముంటారు. కాని వాటి నుండి శాశ్వతముగా దూరముండుటకు ప్రయత్నించవలెను. నేటి కాలంలో ఈ అశ్లీల కార్యక్రమాలు యువకులలోనే కాకుండా పెద్ద వయస్సు వారి మేథస్సును కూడ విషపూరితముగా మలుచుచున్నట్లు పిర్యాధులు అందుచున్నవి. గుణగణాలు కూడ చెడిపోవుచున్నవి. విశ్వాసం కూడ బలహీన పడుచున్నది. కనుక ఇటు వైపు ప్రతి అహ్మది శ్రద్ధ చూపించవలెను. ఈ వస్తువులను సరియైన రీతిలో, జాగ్రత్తగా వినియోగించవలెను.

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "ఈ సూక్తితో తెలియునదేమనగా అనుగ్రహము సాధారణమైనది, విశాలమైనది. దైవ చట్టమును దాటినప్పుడే ఆగ్రహమను లక్షణము తన పని మొదలు పెట్టును."

(జంగే ముఖద్దస్, రూహాని ఖజాయిన్ సంపుటి6, పుట 207)

అల్లాహ్ తఆలా చట్టమును దాటిన వారినే అల్లాహ్ తఆలా శిక్షించును. ఈ శిక్ష కూడ సంస్కరణ కొరకే. తుదకు అల్లాహ్ తఆలా అనుగ్రహము విజయము పొందును. మానవుడు పశ్చత్తాపము పడుచున్నప్పుడు, క్షమాపణ యాచించుచున్నప్పుడు, రోధించుచున్నడు, దుఆలు కోరుచున్నప్పుడు, అల్లాహ్ తఆలా హక్కు పూర్తిగా చెల్లించుచున్నప్పుడు అల్లాహ్ తఆలా తప్పక శిక్షించాల్సిన అవసరం ఏమియును లేదు. అతడు అనుగ్రహమును తనపై విధించుకొనెను. అతని అనుగ్రహము అతని ఆగ్రహముపై విజయము సాధించును. అప్పుడు ఆగ్రహము మాయమైపోవును.

మరొక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి. "వహీద్‌లో వాస్తవానికి ఎలాంటి వాగ్దనము ఉండదు. అల్లాహ్ తాలా కేవలం తన పవిత్రత వలన దోషిని శిక్షించుటను కోరుకొనును. ఆ సమయంలో దోషి తోబా, ఇస్తొఘ్ఫార్ చేయుచూ ప్రాదేయపడినచో అతని కరుణ అతని శిక్షపై ఆధిక్యతను చాటును. ఫలితముగా అతని ఆవేశం అతనిలో కనుమరుగైపోవును. ఈ అర్థమే ఈ సూక్తిలో ప్రస్తావించడమైనది. అనగా అజాబి ఉసీబు బిహి మన్ అషాఅ వ రహ్మతి వసియత్ కుల్ల షైయిన్ (ఆరాఫ్ : 57) అనగా కరుణా ఆవేశంపై ఆధిక్యతను చాటును.

(తోహ్ఫ గజన్వియా, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పుట 537)

అనగా నా కరుణా నా కోపముపై ఆధిక్యతను చాటినది. మానవుడు తోబ చేసినప్పుడు, ఇస్తొఘ్ఫార్ చేసినప్పుడు, ఆవేదనతో దుఆ చేసినప్పుడు అతని కోరికను నెరవేర్చును. అది అతని హక్కుగా భావించబడును. మరల వారిట్లు తెల్పిరి. అల్లాహ్ తాలా శిక్షించుటనే తన విధిగా నిర్ణయించుకోలేదు. అతను శిక్షించుటను విధిగావించుకున్నచో, వారిపై కరుణించుటను కూడ విధిగావించుకున్నాడు. ఫలితముగా అతని కరుణ అతని ఆవేశంపై ఆధిక్యతను చాటుతుంది. ఆవేశం కనుమరుగవుతుంది.

పరదాలలో దాచుకుంటుంది.

మరల వారిట్లు తెల్పిరి: అల్లాహ్ తాలా అనుగ్రహమును పొందు ఉత్తమ మార్గము తోబా మరియు ఇస్తిఘ్ఫారులు. ఇస్తిఘ్ఫార్ వాస్తవమును తెలుపుచు వారిట్లనిరి. ఇస్తిఘ్ఫార్ నిజమైన, వాస్తవ అర్థమేమనగా మానవ బలహీనత ఏదియును ప్రత్యక్ష్యము కాకూడదని అల్లాహ్ తఆలాతో మనవి చేయుట. స్వభావమునకు అల్లాహ్ తఆలా శక్తినిచ్చుగాక! తన సహాయ, సహాకార పరిధిలోకి తనను చేర్చుగాక! ఈ పదమును ఘఫర నుండి తీసుకోవడం జరిగింది అనగా కప్పిపుచ్చడం అని అర్థం. అనగా అల్లాహ్ తాలా తన శక్తులతో మానవుని తప్పిదాలను కప్పిపుచ్చడం అని అర్థం. కాని సాధారణ మానవుల కొరకు ఈ పద అర్థం మిక్కిలి విశాలముగా గలదు. ఇతర అర్థములను కూడ తీసుకోవడం జరిగింది. జరిగిన తప్పులను కూడ అల్లాహ్ తాలా కప్పి పుచ్చును. కాని వాస్తవానికి దీని యొక్క అర్థం మాత్రం పాశ్చాత్తపపడు వారిని అల్లాహ్ తాలా తన శక్తులతో వారిని లోపాలను కప్పిపుచ్చడం. మరియు అతనికి సహాయ సహకారములు అందించడం. తన విజ్ఞానంలో నుండి కొంత జ్ఞానాన్ని అందించడం, తన తేజస్సు నుండి కొంత వెలుగును ప్రసాదించడం. ఎందుకనగా అల్లాహ్ తాలా మానవున్ని పుట్టించి అతనిని వదిలి వేయలేదు. పైగా అతడు మానవున్ని పుట్టించినట్లే అతని అంతర్గత శక్తులను, బహిర్గత శక్తులను పుట్టించు సృష్టికర్త. అదే విధముగా అతడు మానవుని స్థిరపర్చువాడు. అనగా అతడు సృష్టించిన దానిని తన సహకారములో తానే కాపాడు బాధ్యత గలవాడు. కావున అల్లాహ్ తాలా యొక్క నామము ఖయ్యూమ్ అయినపుడు, తన సహకరాముతో ప్రాణులను కాపాడుకుంటున్నప్పుడు మానవున్ని అల్లాహ్ తఆలా పుట్టించినట్లే అతని బాహ్యాంతర సర్వ శక్తులను అతడే పుట్టించిన విధముగా అతడు వాటిని కొనసాగించును కూడ. ”

(అస్మతుల్ అన్బియా, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 671)

అల్లాహ్ తాలా మానవున్ని పుట్టించి విడిచిపెట్టలేదు. మానవుని సృష్టి ప్రకృతి సిద్ధమైన చర్య. మానవున్ని అల్లాహ్ తాలా సృష్టించాడు. ఇందులో ఎలాంటి అనుమానంనకు తావు లేదు. అతని అనుమతితోనే సృష్టి జరిగింది. కాని ధర్మచట్ట ప్రకారం మానవుడు సృష్టి చట్టమునకు అనుగుణమైన కొన్ని దశల నుండి నడవవలసి వచ్చును. ఇది తప్పుని సరియైన చర్య. జన్మించుటలో మానవుని ప్రయత్నంనకు అల్లాహ్ తాలా ప్రతిఫలమును నొసంగును. అందుకోసము అల్లాహ్ తాలా ఆదేశములను అనుసరించుటకు, వాటిని ఆచరించుటకు అల్లాహ్ తాలా యొక్క ఖయ్యూమ్ లక్షణము కూడ మీ నుండి బహిర్గతము కావలెను. దానిని పొందుటకు ప్రయత్నించవలెను. అతని ఆదేశాను సారం నడుచుకొనుటకు, అతనిని యాచించుటకు, ప్రాయశ్చిత్తం చేయుట వైపు మన శ్రద్ధ ఉండవలెను. ఫలితముగా మనము అల్లాహ్ తాలా యొక్క ఖయ్యూమ్ లక్షణము నుండి ప్రయోజనం పొందుతూ, శక్తిని యాచించుచూ అతని ఆదేశాను సారంగా మనము నడుచుకోగలము.

ఈ విషయమునే మిక్కిలి వివరిస్తూ మరొక చోట ఇట్లు తెల్పిరి: “మానవునికి ఇది చాల అవసరము. అందుకోసమే ఇస్తాఘ్ఫార్‌ను ఆదేశించడమైనది. ఈ విషయమును గూర్చియే పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా ఈ విధముగా తెలుపబడినది. అల్లాహ్ లా ఇలాహ ఇల్ల హువల్ హయ్యుల్ ఖయ్యూమ్....... అనగా ఆ దేవుడు సృష్టికర్త, స్థిరత్వం కల్పించువాడు. మానవుడు పుట్టినప్పుడు సృష్టిక్రియ పూర్తి అయినది. కాని ఖయ్యూమ్ క్రియ అతని జీవితం ఉన్నంత వరకు కొనసాగుతూనే ఉండును. అందుకోసమే శాశ్వతమైన ఇస్తాఘ్ఫార్ ఆవశ్యకత గలదు. మొత్తానికి అల్లాహ్‌తాలా యొక్క ప్రతి లక్షణమునకు ఒక మూలము గలదు. అందుకే ఇస్తాఘ్ఫార్ ఖయ్యూమ్ అనుగ్రహమును పొందుటకు మూలము. ఈ విషయమును గూర్చియే ఫాతిహా అధ్యాయములో ఇట్లు సంజ్ఞ చేయబడెను. اِیَّاکَ نَعْبُدُ وَاِیَّاکَ نَسْتَعِیْنُ○ అనగా మేము నిన్నే ఆరాధింతుము. నీ పాలన, రక్షణచే మాకు సహాకారము లభించాలని, మోసపోకుండా చూడాలని నీ తోనే సహాయము అర్థింతుము. బలహీనత ఏర్పడి మేము ఆరాధన నుండి దూరము కాకూడదు.”

(అస్మతుల్ అన్బియా, రూహాని ఖజాయిన్ సంపుటి 18, పుట 672)

ఈ ప్రాథమిక అంశము ఎల్లప్పుడు మన ముందు ఉండవలెను. నా కరుణా విశాలమైనది, అన్నింటిపై ఆవహించి ఉన్నదని అల్లాహ్ తాలా తెల్పినాడు, కావున మనకు ఇష్టము వచ్చినట్లు చేద్దాము. ఆ తరువాత అల్లాహ్ తాలాను కరుణించమని వేడుకుందాము అని ఆలోచించడం సరికాదు. తనవైపు వచ్చు వారి కోసం, తన ఆదేశాలను పాటించువారి కోసం, అతనిని క్షమాపణలు యాచించు వారి కోసమే అల్లాహ్ తాలా తన కరుణను ప్రత్యేకించినాడు.

ఇస్తిఘ్ఫార్ అంశమును ఇంకా వివరించుచు వారిట్లనిరి. కొందరికి పాపము గురించి తెలియును కాని మరికొందరికి పాపము గురించి తెలియనే తెలియదు. అందుకే సదా ఇస్తిఘ్ఫార్‌ను తప్పనిసరి చేయుచు మానవుడు ప్రతి పాపము అనగా బాహ్యామైనది లేదా గుప్తమైనది, అతనికి తెలిసినను తెలియక పోయినను, చేతులు, కాళ్లు, నాలుక, ముక్కు, చెవులు, కనులకు చెందిన అన్ని రకాల పాపముల నుండి ఇస్తిఘ్ఫార్ చేయవలెను. ఈ రోజులలో ఆదమ్ అలైహిస్సలాం ఈ దుఆ చదువవలెను. رَبَّنَا ظَلَمْنَآ اَنْفُسَنَا وَاِنْ لَّمْ تَغْفِرْ لَنَا وَتَرْحَمْنَا لَنَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ○ ఇది ఆదిలోనే ఆమోదించబడెను. అనగా ఓ అల్లాహ్ తఆలా! మేము మా ప్రాణములపై దౌర్జన్యము చేసినాము. నీవు మమ్ములను క్షమించకపోయినచో, మమ్ములను అనుగ్రహించకపోయినచో మేము నష్టపోవువారిలో చేరిపోతాము. నిర్లక్ష్యముతో జీవితము గడపకుము. నిర్లక్ష్యముతో జీవితము గడపువాడు ఏదో ఒక పెద్ద ఆపదలో చిక్కుకునే ప్రమాదమున్నది. ఏ ఆపద దైవాదేశము లేనిదే రాదు. అందుకే నాకీ విధముగా దైవవాణితో దుఆ నేర్పించబడెను.

رب کل شیء خادمک رب فاحفظنی وانصرنی وارحمنی۔

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 275-276)

అనగా ప్రతి వస్తువు నీ సేవకే గలదు. కనుక నన్ను రక్షించుము, నాకు సహకరించుము, నన్ను అనుగ్రహించుము.

ఇస్తిఘ్ఫార్, తౌబహ్ కొరకు మనము రెండు పదాలను ఉపయోగించుతాము. ఈ విషయమును విశ్లేషిస్తూ వారిట్లు తెల్పిరి: ఇస్తిఘ్ఫార్, తౌబహ్ రెండు విధానాలు. ఒక విధముగా చెప్పదలచినచో ఇస్తాఘ్ఫార్‌కు తోబాపై ఆదిక్యత గలదు. ఎందుకనగా ఇస్తాఘ్ఫార్ అనగా అల్లాహ్ తాలా నుండి లభించు సహాయ సహకారములు. తౌబహ్ ఎందుకనగా మేము చేసిన క్షమాపణ దుఆపై మమ్ము స్థిరముగా వుంచుము. అల్లాహ్ తఆలాతో సహాయము కోరినచో అల్లాహ్ తఆలా ఒక శక్తినిచ్చును. ఆ శక్తి తర్వాత మానవుడు తన పాదముపై నిలబడును. పుణ్యములు చేయుటకు అతనిలో ఒక శక్తి ఏర్పడును. దీనినే తూబూ ఇలైహి అందురు. తోబా అనుగ్రహం ఇస్తాఘ్ఫార్ తరువాతయే లభించును. ఒకవేళ ఇస్తాఘ్ఫార్ లేనిచో తోబ శక్తి క్షిణించుననే విషయమును తప్పకుండా గుర్తుంచుకొనుము. ఈ విధముగా ఇస్తాఘ్ఫార్ చేయుచూ, తోబా చేసినచో ఫలితముగా యుమత్తి ఉకుం మతా అన్ హసనన్ ఇలా అజలిన్ ముసమ్మగా వెలువడును. దేవుని సాంప్రదాయమేమనగా ఇస్తిఘ్ఫార్ మరియు తౌబహ్ చేసినప్పుడే తమ లక్ష్యమును పొందగలవు. ప్రతి ఒక వస్తువు కొరకు ఒక వరిది గలదు. అందులో ఆ దశలను వారు అధిరోహించవచ్చును. ప్రతి వ్యక్తి నబీ, రసూల్, సిద్దీఖ్, షహీద్ కాలేదు. ” (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 68,69)

తౌబహ్‌ను ఇంకా వివరించుచు వారిట్లనిరి. తౌబహ్ అనగా అరబ్బి నిఘంటువులో తిరిగి వచ్చుట. అందుకే పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలాకు ఒక నామము తవ్వాబ్ అని కూడ గలదు. అనగా ఆర్తత్రాణ పరాయణుడు. దీని భావమేమనగా మానవుడు పాపములను వీడి, సహృదయముతో అల్లాహ్ తఆలా వైపు తిరిగి వచ్చినప్పుడు అల్లాహ్ తఆలా అంతకు మించి అతని వైపు వచ్చును. ఈ చర్య పూర్తి సృష్టిబద్ధమైనది. ఎందుకనగా ఒక వ్యక్తి స్వచ్ఛమైన మనస్సుతో మరొక వ్యక్తి వైపు మళ్లినప్పుడు అతని హృదయము సున్నితమగును.

అలాంటప్పుడు భక్తుడు స్వచ్ఛమైన హృదయములో అల్లాహ్ వైపు వచ్చినపుడు అల్లాహ్ తాలా మానవుని వైపు ఎందుకు రాడు అనే విషయంను వివేకం ఎలా స్వీకరించును. వాస్తవానికి అల్లాహ్ తాలా యొక్క స్వభావం చాలా కరుణా, దయా ప్రపూర్ణమైనది. అతడు భక్తుని వైపు అధికముగా ఆసక్తి చూపును. అందుకోసమే పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా నామము తవ్వాబ్ అని గలదు. అనగా పదే పదే వచ్చువాడు. కావున ఈ విషయములో భక్తుడు సిగ్గుతో, పాశ్చాత్తాపముతో, భిడియంతో, విధేయతతో అల్లాహ్‌వైపు వచ్చును. అందుకు భిన్నముగా అల్లాహ్ తాలా కరుణా, దయా గుణాలతో భక్తుని వైపు వచ్చును. ఒకవేళ రహ్మత్ అనే లక్షణము అల్లాహ్ తాలాలో లేనిచో ఏ ఒక్కరు కూడ మోక్షమును పొందలేక పోవుదురు. ఎంతటి విచారకరం! ఇతరులు దేవుని లక్షణాలను క్షుణ్ణముగా పరిశీలించనేలేదు. ప్రతిఫలమును కేవలం తమ కర్మలపై, క్రియలపై భావించుకొన్నారు. కాని ఏలాంటి నివేధన లేకున్నను ఈ భూమండలంపై అల్లాహ్ తాలా ఎన్నో అనుగ్రహములను మానవుని కోసం ఏర్పాటు చేసినాడు. అలాంటిది ఒక భక్తుడు తన బలహీనతలను తెలుసుకొని ప్రాయశ్చిత్తంతో అతనివైపు వచ్చినప్పుడు, తనను తాను అతని ప్రేమలో అర్పించుకున్నప్పుడు, తన అపవిత్ర వస్త్రంను వీడి పవిత్ర వస్త్రంను ధరించినప్పుడు ఆ దైవం తన భక్తుని కోసం కరుణా ప్రపూర్ణతో రాదని భావించడం సమంజసమేనా?. దీనినే ప్రకృతి ధర్మం అంటారా?. ”

(చశ్మయే మఅరుఫత్ , రూహానీ ఖజాయిన్ సంపుటి 23, పుట 133-134)

అల్లాహ్ తాలా కరుణిస్తూ భక్తుల వైపు రాడు అనే వారికి వారు (అ) సమాధానం ఇస్తున్నారు. మానడుడు దుఆ చేయుచూ, ఇస్తిఘ్ఫార్ పఠించుతూ, తమ స్థితి గతులను మార్చుకుంటూ తనను తాను చంపుకుంటూ, మృతినిగా పడి ఉంటూ తన మలిన వస్త్రమును తీసివేసి పరిశుద్ధ వస్త్రమును ధరించి తనను తాను పరిశుభ్రపర్చుకున్నా కూడ అల్లాహ్ తాలా మానవుని వైపు కరుణా స్వభావంతో రాలేడా?. ఇది కేవలం ఇతరుల అభిమతమై ఉండును. ఇలాంటి అభితము గలవారు అసత్యులు. అసత్యులపై అల్లాహ్ శాపం. ఇలా ఎన్నడు జరుగదు. భక్తుడు తన భాధ్యతను నిర్వర్తించినప్పుడు అల్లాహ్ తాలా తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడు. ఇది అల్లాహ్ తాలా స్వభావంనకు భిన్నమైనది. ఇది అతని కరుణా విశాలమైనదని తెలుపుటకు వ్యతిరేకమైనది. కాని మానవుడు పూర్తి చేయవలసిన బాధ్యత ఏమిటనగా, అతడు ఎంతగా ప్రయత్నించ వలెననగా చూడటానికి అతడు మృతి చెందినట్లు ఉండవలెను. తన పాపముల వస్త్రమును పూర్తిగా వీడి, అతని ప్రేమలో మాడిపోవలెను. వారిట్లు తెల్పిరి. ఇది సాధ్యమైనప్పుడే అల్లాహ్ తాలా భక్తుల వైపు శ్రద్ధ చూపును. ఇది చాలా ఆలోచించ దగిన విషయం. మానవుడు ఈ విషయమును ఆలోచించలేడు.

క్షమాపణలు వేడుకొను ప్రామాణిక స్థాయి ఇది. అప్పుడే అల్లాహ్ తాలా యొక్క కరుణకు మానవుడు అర్హుడు కాగలడు. దీనిని చెల్లించు బాధ్యతను అల్లాహ్ తాలా తీసుకొనెను. వారు స్వచ్ఛమైన తౌబహ్ నిబంధనలను కూడ తెల్పిరి. దీనిని పొందుటకు మానవుడు ఏ విధముగా ప్రయత్నించవలెను. ఏ విధముగా దానిని పోందగలడు అనే విషయములను కూడ వారు తెల్పిరి.

నిజమైన తౌబహ్ నిబంధనలను తెలుపుచు వారిట్లనిరి. నిజమైన తౌబహ్ కొరకు మూడు నిబంధనలు గలవు. ఒకటవ విషయము: చెడు ఆలోచనలు కలిగే విషయములన్నిటి నుండి మానవుడు తన మెదడును పరిశుభ్రము చేసుకోవలెను. రెండవ విషయము: ఏదైనా తప్పుడు పని లేదా చెడు వైపు శ్రద్ధ కలిగినప్పుడు సిగ్గు, పశ్చత్తాపము కలుగవలెను. మూడవ విషయము: నేను ఆ పాపములకు దరి చేరనని దృఢంగా సంకల్పించవలెను. అనంతరం దానిని పాటించుటకు సంపూర్ణ సంకల్పముండవలెను. దుఆ కూడ చేయవలెను. అప్పుడు ఈ పాపములు అంతమైపోవును. వాటి బదులు పుణ్యములు ఏర్పడడం మొదలగును.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 138-139)

ఇస్తిఘ్ఫార్, తౌబహ్ ద్వారా నరకము నుండి మోక్షము పొందుటను వివరించుచు వారిట్లనిరి. తౌబహ్‌తో మానవుని ప్రపంచము, పరలోకము రెండు చక్కబడును. అల్లాహ్ తఆలా ఇట్లనెను. رَبَّنَآ اٰتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ అనగా ఓ మా పోషకుడా! మాకు ప్రపంచము నందు కూడ సౌభాగ్యములు ప్రసాదించుము. పరలోకము నుందు కూడ సౌభాగ్యములు ప్రసాదించుము. మమ్ము నరకాగ్ని నుండి రక్షించుము. వాస్తవానికి రబ్బనా అను పదములో తౌబహ్ వైపు ఒక సూక్ష్మ సంజ్ఞ గలదు. ఎందుకనగా గతములో సృష్టించుకొన్న ఇతర ప్రభువులను వీడి ఈ పోషకుని వైపు వచ్చుటను రబ్బనా అను పదము సూచించును. కనుక ఈ పదము వ్యాకులత, కలత లేనిదే మానవుని నుండి వెలువడదు. అల్లాహ్ తఆలాను తన పోషకునిగా చేసుకున్న వారు తప్ప మరెవరు ఈ పదమును పలుకలేరు. తమ పోషకుని ముందు ఇతర తుచ్ఛ పోషకులు అసత్యమని వారికి తెలుసు. ప్రళయ దినమున ఏర్పడే అగ్ని మాత్రమే అగ్ని కాదు. ప్రపంచములో కూడ వేలాది రకాల అగ్ని గలదని సుదీర్ఘ ఆయువు పొందిన వారు చూస్తారు. అన్ని రకాల అగ్ని నుండి మమ్ము రక్షించుము. మేము నిన్నే నమ్ముకున్నందున మానవుని జీవితమును ఇబ్బందికరంగా మార్చే అగ్ని, మానవునికి అగ్ని వలె బాధ కలిగించే విషయముల నుండి మమ్ములను రక్షించుము.

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 187-189)

మన జమాఅత్ ఈ దుఆ తరచుగా చదవాలని ఒక సారి హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సూచించివుండిరి. رَبَّنَآ اٰتِنَا فِي الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ حَسَنَةً وَّقِنَا عَذَابَ النَّارِ కనుక ఇటు వైపు మనము కూడ శ్రద్ధ వహించవలెను. తద్వారా అల్లాహ్ తఆలా తన అనుగ్రహములో తీసుకొని మనలను అన్ని రకాల ప్రాపంచిక, పరలోక అగ్ని నుండి రక్షించును.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 9)

హ్జ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా తెలిపిన దాని సారాంశమేమనగా ఓ దాసులారా! నా నుండి నిరాశ చెందకుము. నేను అపారదయామయుడను, పరమకారుణ్య మూర్తి, తప్పులను దాచిపెట్టేవాడిని, క్షమాగుణ ప్రపూర్ణుడను. అందరి కంటే ఎక్కువ మిమ్ములను అనుగ్రహించువాడను. నేను మిమ్ములను అనుగ్రహించిన విధముగా ఎవరు అనుగ్రహించలేరు. నా వైపు వచ్చిన వాడు నా ద్వారమును తెరచి వున్నట్లు పొందును. పర్వతములను మించి పాపములున్నను తౌబహ్ చేయువాని పాపములను నేను క్షమించెదను. నా అనుగ్రహము మీపై చాలా వున్నది. ఆగ్రహము తక్కువున్నది. ఎందుకనగా మీరు నా ప్రాణులు. నేను మిమ్ములను పుట్టించినాను. అందుకే నా అనుగ్రహము మిమ్ములందరిని ఆవరించివున్నది.

నిష్కల్మషముగా అల్లాహ్ తఆలా వైపు వెళ్లేవారిగా, అతని ధర్మమును పాటించువారిగా, తమ విశ్వాసము, నమ్మకములో ముందడుగు వేయువారిగా అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక! తద్వారా మనము అతని అనుగ్రహము నుండి సదా భాగ్యము పొందగలము. అతని అనుగ్రహము నుండి నిరాశులయ్యే సమయము ఎన్నడు రాకూడదు. తమ దుష్కర్మల వలన అతని శిక్షకు గురికాకూడదు. అల్లాహ్ తఆలా అనుగ్రహ దృష్టి మనపై సదా పడుచుండు గాక!

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్ళలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

“అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనఊజుబిక మిన్ షురూరిహిం”

**ప్రపంచ శాంతికి అవసరమున్న కీలకమైన అంశము.**

23 నవంబర్ 2015 – హిల్టన్ హోటల్ టోక్యో, జాపాన్

తషహ్హుద్, తఅవ్వుజ్ తరువాత హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అథితులనుద్దేశించి ఇట్లు ప్రసంగించిరి.

అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహి వబరకాతుహూ. అల్లాహ్ తఆలా దయ కరుణ మీకు కలుగుగాక!

నేటి ఈ వేడుక కొరకు మా ఆహ్వానాన్ని స్వీకరించిన అథితులందరికి మొదట నేను కృతజ్ఞతలు తెలుపదలచితిని. ప్రపంచము అతి భయానక స్థితికి చేరుకున్నటువంటి ప్రమాదకర, అంధకార కాలములో మనము యున్నాము. విభేదములు, అశాంతి ప్రపంచమును చుట్టిముట్టి అంతర్జాతీయ శాంతి, భద్రతకు ప్రమాదకరంగా మారెను.

ముస్లిం ప్రపంచమును చూచినచో అనేక దేశముల ప్రభుత్వములు తమ పౌరులతోనే అంతర్గత యుద్ధమునకు పాల్పడుచున్నవి. విచ్చలవిడి ఉగ్రవాదము, రక్తపాతము ఆయా దేశముల మూలాలను నాశనం చేయుచున్నవి. ఫలితముగా అధికారములో ఏర్పడిన లోపముతో అక్రమ పద్ధతిలో లబ్ది పొందుచు ఉగ్రవాద సంస్థలు కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొని తమ అనాధికార ప్రభుత్వములను ఏర్పాటు చేసుకున్నవి. వారు అతి క్రూరమైన పద్ధతిలో తమ దేశములలో ఘోరమైన హింసలకు మాత్రమే పాల్పడకుండా ఐరోపా వరకు చేరుచున్నారు. మొన్ననే పేరిస్‌లో జరిగిన దాడి ఈ హింస, క్రూరమునకు ఒక ఉదాహరణ.

తూర్పు ఐరోపాను చూచినచో రష్యా, యుక్రేన్‌తో పాటు మరి కొన్ని ఐరోపా దేశములు పరస్పర హింసలలో వేగంగా ముందడుగు వేయుచున్నవి. దీనికి తోడు ఒక అమెరికన్ యుద్ధ నౌక దక్షిణ చైనా సముద్రమునకు చేరడంతో అమెరికా, చైనా మధ్య కూడ ఆందోళన స్థితి పెరిగినది. చైనా, జాపాన్ మధ్య వివాదాస్పద ద్వీపాల గూర్చి సుదీర్ఘ కాలంగా రాయబార ఆందోళన కొనసాగుచున్న విషయము మీకు తెలిసినదే.

కశ్మీర్ సమస్య భారత్, పాకిస్తాన్ మధ్య శాశ్వత విభేదముగా యున్నది. దీనికి పరిష్కార స్థితి కనిపించడం లేదు. ఇదే విధముగా ఇజ్రాయిల్, ఫలస్తీన్ మధ్య గల స్థితి కూడ ఆ ప్రాంతములో శాంతిని నాశనం చేసెను.

ఆఫ్రీకాలో కొన్ని ఉగ్రవాద సంస్థలు కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకొని, అధికారము సాధించుకొని విస్తృత స్థాయిలో వినాశనమును సృష్టించుచున్నాయి. ప్రపంచము నేడు ఎదుర్కొంటున్న అనేక సమస్యలలోని కొన్నిటిని నేను ప్రస్తావించితిని. కాని ప్రపంచ అశాంతి, సంక్షోభమునకు కారణమైన ఇంకా ఎన్నో ఉదాహరణలు గలవు.

చివరకు వెలువడే ఫలితమేమనగా ప్రపంచము నేడు ఉగ్రవాదము, అశాంతిని ఎదుర్కొంటున్నది. నేటి కాలములో యుద్ధము, రక్తపాత పరిధి గతము కంటే ఎన్నో రెట్లు ఎక్కువ వ్యాపించినది. ప్రపంచములోని ఒక ప్రాంత వివాదములు స్థానిక స్థాయి వరకే పరిమితం కాక వాటి ప్రభావములు, ఫలితములు సుదూర ప్రాంతములకు పాకును.

ఆధునిక, వేగవంతమైన ప్రసార సాధనములు ప్రపంచమును ఒక గ్లోబల్ విలేజ్ (అంతర్జాతీయ నగరము)గా మార్చి వేసెను. గతములో సంబంధిత ప్రాంతముల వరకే యుద్ధము పరిమితమై యుండే అవకాశముండెను. కాని నేడు ప్రతి వివాదము, యుద్ధ ఫలితములు తక్షణమే ప్రపంచ స్థాయిలో బహిర్గతమగుచున్నవి. వాస్తవానికి ప్రపంచములోని ఒక ప్రాంతములోని యుద్ధము ఇతర ప్రాంతముల శాంతి, భద్రతలను కూడ ప్రభావితం చేయునను వాస్తవమును అర్థము చేసుకోవలెనని నేను కొన్ని సంవత్సరముల నుండి ప్రపంచాన్ని హెచ్చరించుచున్నాను.

20వ శతాబ్దములోని రెండు ప్రపంచ యుద్ధములను చూచినచో ఆ కాలములో అందుబాటులో యున్న యుద్ధ ఆయుధములను నేటి ఆయుధములతో పోల్చినచో అవి అంతగా ఆధునిక లేదా వినాశనకరమైనవి కావు. అయినను కేవలం రెండవ ప్రపంచ యుద్ధములోనే సుమారు 7 కోట్ల ప్రజలు ప్రాణాలు కోల్పోయారని అంటారు. వీరిలో అధికులు అమాయక పౌరులే. నేటి కాలములో సంభవించగల వినాశనము ఊహకందడము కూడ కష్టమే. రెండవ ప్రపంచ యుద్ధము సందర్భమున అమెరికా అణు ఆయుధముల శక్తి నేటి ఆధునిక పరమాణు ఆయుధముల తో పోల్చినచో శూన్యమే. ఇప్పుడు పరమాణు ఆయుధములు పెద్ద పెద్ద శక్తులనబడు దేశముల వద్దనే కాక కొన్ని చిన్న చిన్న దేశముల వద్ద కూడ గలవు. ముందు జాగ్రత్తగా పెద్ద పెద్ద దేశములు ఈ ఆయుధములను వుంచుకొనగా చిన్న చిన్న దేశములు కూడ అలాగే చేయుదురనే నమ్మకమేమి లేదు. అవి వాటిని ఉపయోగించవనే నమ్మకమేమి మనకు లేదు. కనుక ప్రపంచము వినాశన ద్వారమున నిలిచియున్నదనుటలో సందేహం లేదు.

రెండవ ప్రపంచ యుద్ధ ముగింపు ప్రక్రియలలో మీ దేశము కూడ ఒక అనూహ్య వినాశనము, విధ్వంస బాధను ఎదుర్కొనెను. మీ లక్షలాది పౌరులు నిర్ధాక్షిణంగా హతమార్చబడిరి. మానవజాతి కూడ సిగ్గు పడేలా మీ రెండు నగరములను న్యూక్లియర్ పరమాణు దాడితో నామరూపాల్లేకుండా చేసెను. ఇటువంటి భయంకర విపత్తును తిలకించిన, అనుభవించిన జాపాన్ ఇటువంటి దాడి జాపాన్‌లో కాదు ప్రపంచములో ఏ ప్రాంతములో కూడ మరల సంభవించ కూడదని జాపానీ పౌరులు కోరెదరు. న్యూక్లియర్ వినాశనకర ప్రభావములు బాగుగా తెలిసిన వారు మీరు. ఇటువంటి వినాశనకర ఆయుధములతో ఏర్పడే దుష్ప్రభావములు, దుష్ఫలితములు ఒక తరం వరకు పరిమితం కాక రాబోవు కొన్ని తరాల వరకు కొనసాగునని మీకు తెలుసు. న్యూక్లియర్ ఆయుధముల సాటిలేని దుష్ప్రభావముల గురించి మీరు సాక్ష్యమివ్వగలరు. ప్రపంచ శాంతి, భద్రతలను జాపానీ పౌరుల కంటే ఎక్కువ గౌరవించే ప్రజలు మరెవ్వరు లేరు.

పునరావాస దశలను దాటి జాపాన్ ఒక అభివృద్ధి చెందిన దేశముగా మారుట భర్షించదగ్గ విషయము. తన గతమును దృష్టి యందుంచుకొని ప్రపంచ శాంతి స్థాపన కొరకు జాపాన్ తన వంతు పాత్ర పోషించవలెను. రెండవ ప్రపంచ యుద్ధ ముగింపులో జాపాన్‌పై విధించిన ఆంక్షలు, నియంత్రణల వలన మీరు అంతర్జాతీయ స్థాయిలో సంధికి ముఖ్యమైన చర్యలు చేపట్టలేక పోవడం విచారించదగ్గ విషయము. అయినను ఇప్పటికి మీ దేశము అంతర్జాతీయ సమస్యలు, రాజకీయ విషయములలో కీలక పాత్ర పోషించుచున్నారు. కనుక మీరు మీ ప్రాబల్యమును ఉత్తమ రీతిలో వినియోగించుచు జాతులు, దేశముల మధ్య శాంతి స్థాపనకు కృషి చేయవలెను.

హిరోషీమా, నాగాసాకిపై అణు బాంబుల దాడి చేసి మీ జాతిని వినాశనము, బాధ, హింసకు గురి చేసిన చరిత్రలోని ఆ అంధకార రోజులకు ఈ సంవత్సరంతో 70 సంవత్సరములు గడిచిపోయినవి. ఆ వినాశనము, విపత్తును కల్లకు అద్దినట్లు చూపించు ఉద్దేశముతో ఒక మ్యూజియమ్‌ను ఏర్పాటు చేసినందున, అణు బాంబు ప్రభావములు నేటికి కొనసాగుచున్నందున జాపానీ దేశస్తులు యుద్ధము, రక్తపాత ప్రమాదములను సులభంగా అర్థము చేసుకోవచ్చును.

యుద్ధము తరువాత జాపాన్ మీద విధించిన అనవసర క్రూర అంక్షలు కూడ మీపై జరిగిన ఈ విపత్తులోని ఒక భాగమని నేనతితంకు ముందే సంజ్ఞారూపంలో తెలిపినాను. కొన్ని దశకములు జరిగిన కొద్ది యుద్ధ వినాశనకర ప్రభావములతో పాటు ఈ అంక్షలు కూడ సదా గుర్తుకు వచ్చేవి కావచ్చును.

జాపాన్ మీద అణు దాడి జరిగినప్పుడు అప్పటి ఇమామ్ అహ్మదియ్య జమాఅత్‌గా యున్న ద్వితీయ ఖలీఫా ఈ దాడులను గట్టిగా ఖండించుచు ఇట్లనిరి.

“ఈ క్రూరమైన చర్య, ఈ రక్తపాతమును ఎటువంటి స్థితిలోనైను సమంజనమని భావించకూడదని మనము ప్రపంచము ముందు ప్రకటించాలని మన ధార్మిక, ప్రవర్తనల బోధనలు ఆశించుచున్నవి. నా ఈ ప్రకటనను కొన్ని ప్రభుత్వములు ఇష్టపడవను విషయమును నేను లెక్క చేయను.”

ద్వితీయ ఖలీఫా రజియల్లాహు అన్‌హు గారింకా ఇట్లు తెలిపిరి. యుద్ధము, రక్తపాతము భవిష్యత్తులో తగ్గునని నేను భావించడం లేదు. కఠినత్వము, వివాదములు పెరుగుచున్నట్లు వారు భావించిరి. వారి హెచ్చరిక నేడు వంద శాతం నిజమైనది. మూడవ ప్రపంచ యుద్ధమును అధికారికంగా ప్రకటించ కున్నను ఒక రకమైన ప్రపంచ యుద్ధము కొనసాగుచున్నది విధితమే. ప్రపంచమంతటా స్త్రీ, పురుషులతో పాటు పిల్లలను కూడ అతి క్రూరమైన హింసలకు గురి చేసి హతమార్చుచున్నారు.

మా విషయానికి వచ్చినచో ప్రపంచములోని ఏ మూలకు జరిగినా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ అన్ని రకాల హింస, దౌర్జన్యమును ఖండించెను. అన్యాయమును వ్యతిరేకించి, పీడిత జాతికి సహకరించాలని ఇస్లామీయ బోధనలు మమ్ములను ఆదేశించును. జాపాన్ మీద జరిగిన దాడిని ద్వితీయ ఖలీఫా రజియల్లాహు అన్‌హు ఎలా ఖండించినారో నేనింతకు ముందే తెలిపితిని. ప్రపంచ స్థాయిలో గొప్ప ఖ్యాతి గడించిన ప్రముఖ అహ్మదీ జాపాన్ ప్రజల సహకారమునకు కంకణం కట్టుకొనిరి. అనగా సర్ చౌధ్రి ముహమ్మద్ ఝఫ్రుల్లాహ్ ఖాన్ గారు అనేక అంతర్జాతీయ కీలక పదవులను అలంకరించడంతో పాటు పాకిస్తాన్‌కు ప్రథమ విదేశీ వ్యవహారాల మంత్రిగా యుండిరి. అనంతరం ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి అధ్యక్షులుగా కూడ యుండిరి. కొన్ని శక్తులు రెండవ ప్రపంచ యుద్ధము తరువాత జాపాన్ మీద ఆంక్షలు విధించడను వారు తీవ్రంగా ఖండించిరి. 1951 సం॥లో సాన్ ఫ్రాన్సిస్‌కోలో జరిగిన ... లో పాకిస్తానీ బృందమునకు నయాకత్వం వహించుచు చౌధ్రి జఫ్రుల్లాహ్ ఖాన్ గారిట్లనిరి.

“హింస, దౌర్జన్యముతో కాక న్యాయము, సంధితో జాపాన్‌తో శాంతికి పునాది వేయవలెను. భవిష్యత్తులో జాపాన్ తన రాజకీయ, సామాజిక ప్రణాళిక, సంస్కరణపై కీలక పాత్ర పోషించును. అవి ప్రగతికి పూచీకత్తు ఇచ్చుచు జాపాన్‌ను శాంతిని కాంక్షించే దేశముల జాబితాలో సమాన స్థాయిని ప్రసాదించును.”

వారి ఉపన్యాసము పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు, ఇస్లాం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్ ప్రకారమే యుండెను. ఓటమికి గురైన వారి ప్రగతి, సంపన్నతకు భవిష్యత్తులో ఆటంకముగా మారే అక్రమ ఆంక్షలు విజయము పొందిన వారి వైపున విధించకూడదని వారు ఇస్లాం నిజమైన బోధనలను ఆధారముగా చేసుకొని సూచించిరి. జాపాన్‌ను బలపరచుచు చౌధ్రి జఫ్రుల్లాహ్ ఖాన్ గారీ చారిత్రాత్మక ప్రకటన చేసిరి. ఒక అహ్మదీ ముస్లిం అయినందున వారు పాకిస్తాన్ దేశము తరపున మాత్రమే ప్రాతినిథ్యము వహించక అంతకు మించి వారు ఇస్లాం బోధనలకు కూడ ప్రాతినిథ్యము వహించుచుండిరి.

యుద్ధము, రక్తపాతమును ఇతర జాతుల కంటే ఎక్కువ అర్థము చేసుకోగల వ్యక్తులు మీరేనని నేనింతకు ముందే ప్రస్తావించితిని. సాధ్యమైన ప్రతి పద్ధతి, ప్రతి స్థాయిలో అన్ని రకాల క్రూరమైన వ్యవహారము, హింస, అన్యాయమును ఎదురించుచు దానిని నిలువరించవలెను. తమపై జరిగిన క్రూర, హింసాత్మక దాడి మరెక్కడ, మరెవ్వరిపై జరగకూడదని వారు ప్రయత్నించవలెను.

యుద్ధ వాతావరణము ఎక్కడ రాజ్యమేలుచున్నా అక్కడ జాపానీ నాయకులు, ప్రజలు ఆందోళనను తగ్గించి, శాంతిని స్థాపించుటకు తమ వంతు పాత్ర పోషించవలెను. కొందరి దృష్టిలో ఇస్లాం ఒక క్రూరమైన, ఉగ్రవాద మతము. అనేక ముస్లిం దేశములలో యుద్ధ వాతావరణము, ఉగ్రవాదము విచ్చల విడిగా యుండుటను వారు తమ అభిప్రాయములకు పునాదిగా భావిస్తారు.

వాస్తవానికి వారీ అభిప్రాయములు పూర్తిగా సత్యదూరమైనవి. ఇస్లాం శాంతియుత బోధనలకు ప్రపంచ చరిత్రలో పోటీ లేనే లేదను విషయము నిజమే. అందుకే మీ జాతిపై జరిగిన హింసలకు విరుద్ధముగా ద్వితీయ ఖలీఫా గారు, చౌధ్రి ముహమ్మద్ జఫ్రుల్లాహ్ ఖాన్ గారు పలిపునిచ్చిరి.

ఇస్లాం బోధనలను చాలా సంక్షిప్తముగా నేనిప్పుడు ప్రస్తావించదల చితిని. భౌగోళికంగా, రాజకీయ పునాదులపై లేదా ప్రకృతి వనరులను ఆక్రమించుకొని ఆర్థిక లాభములు పొందుటకు చేయబడే యుద్ధము సమంజసము కాదని ఇస్లాం ఒక ప్రాథమిక సూత్రమును తెలుపును. యుద్ధము సంభవించినచో నేరమును బట్టి శిక్ష యుండవలెను, అంతకు మించి యుండకూడదని పవిత్ర ఖుర్‌ఆన్‌లోని అన్నహ్ల్ అధ్యాయపు 127వ సూక్తిలో అల్లాహ్ తఆలా సూచించెను. యుద్ధము తరువాత క్షమించుట, సహనమును ప్రదిర్శంచుట ప్రశంసించదగ్గ విషయమని పవిత్ర ఖుర్‌ఆన్ బోధించును.

ఇరువురి సబంధములలో విభేదము ఏర్పడి యుద్ధమునకు సన్నాహాలు చేసుకుంటున్న సమయమున ఒక వ్యక్తి సంధిని కోరినచో ప్రతిపక్షము అతని వినతిని స్వాగతించి అల్లాహ్‌నే నమ్ముకోవలెనని పవిత్ర ఖుర్‌ఆన్‌లోని అన్ఫాల్ అధ్యాయపు 62వ సూక్తిలో బోధించబడెను. ఒక వ్యక్తి ఎదుటి వ్యక్తి ఉద్దేశము గురించి అపోహ పడక సంధికి పరిష్కార మార్గమును అన్వేషించవలెనని పవిత్ర ఖుర్‌ఆన్ సూచించును. ప్రపంచ శాంతి స్థాపన కొరకు పవిత్ర ఖుర్‌ఆన్ ఈ బోధన ఒక కీలకమైన సూత్రము.

ఒక జాతితో శత్రుత్వము వలన మీరు నీతి, నిజాయితి షరతులను విస్మరించునట్లు తమను ప్రత్సోహించకూడదని అల్‌మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిలో అల్లాహ్ తఆలా బోధించెను. ఎట్టి పరిస్థితిలో నైనను, ఎటువంటి కష్టములు ఎదురైనను నీతి, నిజాయితి నియమములను గట్టిగా పాటించవలెనని ఇస్లాం సూచించును. న్యాయముతోనే సంబంధములు మెరుగుపడును, విఫలము, యుద్ధ కారకులను తొలగించుటకు కారణమగును. యుద్ధము తరువాత యుద్ధ ఖైదీలను విడుదల చేయుటకు నగదు రూపంలో జరిమానా విధించినచో వారు సౌకర్యముగా చెల్లించేటట్లు సముచిత నియమములు విధించవలెను లేదా వాటిని కిస్తుల రూపంలో వసూలు చేసినచో ఉత్తమమని అన్నూర్ అధ్యాయపు 34వ సూక్తిలో పవిత్ర ఖుర్‌ఆన్ ఉపదేశించెను.

శాంతి స్థాపన కొరకు ఒక సువర్ణ సూత్రమును హుజురాత్ అధ్యాయములోని 10వ సూక్తిలో ఇట్లు తెలిపెను. రెండు జాతులు లేదా రెండు వర్గముల మధ్య వివాదము ఏర్పడినచో మూడవ జాతి లేదా వర్గము మధ్యవర్తిగా వ్యవహరించవలెను. సంపూర్ణ శాంతియుత పరిష్కారము

ఏర్పడుటకు కృషి చేయవలెను. సంధి కుదిరిన తరువాత అక్రమంగా సంధి నియమములను ఇరువురిలో ఒకరు ఉల్లఘించినచో ఇతర వర్గములు ఏకమై క్రూరున్ని నిలువరించవలెను. ఇందుకు శక్తినుపయోగించవలసి వచ్చినను వెనుకాడకూడదు. క్రూరుడు పశ్చత్తాప పడినచో అతనిపై ఆంక్షలు విధించక ఒక స్వతంత్ర జాతిగా, అధికార సమాజముగా ప్రగతి చెందుటకు అనుమతివ్వవలెను. నేటి కాలములో ఐక్య రాజ్య సమితి వంటి పెద్ద శక్తులకు ప్రత్యేకంగా ఈ సూక్తి ఎంతో ప్రధానమైనది. ఈ విలువలను పాటించడం మొదలు పెట్టినచో ప్రపంచములో నిజమైన శాంతి, న్యాయము ఏర్పడవచ్చును. అనవసర అభద్రత, ఓటమి భావము సహజంగానే అదృశ్యమగును.

యుద్ధము, రక్తపాతమును నివారించి ప్రపంచములో శాంతి స్థాపించుటకు మార్గదర్శనము చేయు పవిత్ర ఖుర్ఆన్ ఆదేశములు ఇంకా చాలా యున్నవి. తన సృష్టి శాంతియుత సమాజములో యుండాలని, అన్ని రకాల ద్వేషము, అసూయ నుండి దూరముండాలని కోరుచున్న మన దయామయుడు, పరమకారుణ్యమూర్తి అయిన దేవుడు శాంతికి హామీనిచ్చెను.

తమ పలుకుబడిని ఉపయోగించుచు ప్రపంచములో శాంతి స్థాపనకు కృషి చేయాలని నేను మనవి చేయుచున్నాను. ప్రపంచములో ఎక్కడైనా అశాంతి, ఆందోళన ఏర్పడినచో న్యాయము కొరకు, శాంతి స్థాపన కొరకు ప్రయత్నించుట మనందరి కర్తవ్యము. తద్వారా నేటికి 70 సంవత్సరముల క్రితం జరిగిన భయంకర యుద్ధము నుండి మనము సురక్షితముగా యుండగలము. దాని వినాశనకర ప్రభావములు కొన్ని దశాబ్దాల వరకు వ్యాపించడబమే కాక నేటికి అనుభవించుచున్నాము. పరిమిత పరిధిలో ఒక ప్రపంచ యుద్ధము మొదలైనది. కనుక మనము మన బాధ్యతలను తగిన సమయములో నిర్వర్తించవలెను. లేనిచో దీని ప్రభావములు వ్యాపించి ప్రపంచమంతటిని ఆవహించుకొనును. ఫలితముగా మన భావి తరాలను నాశనము చేసే రక్తసిక్త, వినాశనకర ఆయుధములు మరోసారి ఉపయోగించబడును.

కనుక మనమందరము కలిసి మన బాధ్యతలను నిర్వర్తించుటకు ముందడగు వేద్దాం! వ్యితిరేక వర్గమును ఏర్పాటు చేసుకునే బదులు మనమందరము ఏకమై పరస్పరం సహకరించుకోవలెను. మనకు మరో దారి లేదు. ఎందుకనగా మూడవ ప్రపంచ యుద్ధము అధికారికంగా ప్రారంభమైనచో ఫలితముగా సంభవించే వినాశనము, విధ్వంస పరంపర ఊహకందుట కష్టమే. ఇటువంటి పరిస్థితిలో మాజీ యుద్ధములను దీనితో పోల్చినచో అవి ఎంతో చిన్నవిగా అగుపించును.

ఆలస్యము కాక ముందే ప్రపంచము ఈ క్లిష్టమైన పరిస్థితిని అర్థము చేసుకోవాలని, మానవుడు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లి అతని హక్కులను చెల్లించుచు ప్రజల హక్కులు కూడ చెల్లించవలెనని నా ప్రార్థన.

మతము పేరున అశాంతి వాతావరణమును వ్యాపింపజేయుచున్న వారికి, ఆర్థిక లాభములు పొందుటకు భౌగోళిక, రాజకీయ యుద్ధములు చేయుచున్నవారికి కూడ అల్లాహ్ తఆలా సత్బుద్ధి ప్రసాదించుగాక! వారి ఉద్దేశములు ఎంత వరకు అవివేక, వినాశనకరమైనవో వారికి అర్థమగుగాక! ప్రపంచములోని ప్రతి ప్రాంతములో అల్లాహ్ తఆలా శాశ్వత శాంతిని ఏర్పాటు చేయుగాక! ఆమీన్

మీరు ఈ వేడుకలో పాల్గొన్నందుకు నేను ఈ విన్నపములతో మీకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

## జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో ప్రవేశ ప్రకటన 2018

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1906లో "ధార్మిక శాఖ"ను ప్రారంభించిరి. అనంతరం అది జామిఅ అహ్మదియ్య (ధార్మిక కళాశాల)గా మారెను. ధార్మిక పండితులను, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుట దీని ఉద్దేశము. గత 112 సం॥ల నుండి ఈ జామిఅ నుండి వందలాది పండితులు, ముబల్లిఘీన్లు విద్యాభ్యాసం చేసి దేశ, విదేశాలలో ప్రచార బాధ్యతలు అందించిరి. నేటికి కూడ అందించుచున్నారు. అల్‌హందులిల్లాహ్. ఇన్షాఅల్లాహ్ ఈ పరంపర సదా కొనసాగును. ఈ పరంపరను కొనసాగించుటకు ప్రతి సం॥ జామిఅ అహ్మదియ్యలో విద్యార్థులకు ప్రవేశం కల్పించబడును. కనుక ప్రవేశము కొరకు ఉత్తరము వ్రాసి ప్రవేశ పరీక్ష Model Papers & Pattern తెప్పించుకోగలరు. తమ ప్రాంత ముబల్లిఘ్/ముఅల్లిమ్ గారితో పాఠ్యాంశము ప్రకారము మంచిగా సిద్ధము కాగలరు. ప్రవేశ నిబంధనలు ఇట్లు గలవు.

**(1)** ఔత్సాహికుడు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణుడగుట అనివార్యము. 10వ తరగతిలో కనీసం 50% మార్కులు పొందిన విద్యార్థులకే ప్రవేశము లభించును.

**(2)** ప్రవేశ పత్రమును జాగ్రత్తగా పూరించి 15 జులై 2015 వరకు ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌కు రిజిస్ట్రీ ద్వారా పోస్టు చేయవలెను. జామిఅ అహ్మదియ్య కార్యాలయము ప్రవేశ పత్రమును నిశితంగా పరిశీలించి ఔత్సాహిక విద్యార్థినికి వ్రాతపూర్వకముగా లేదా ఫోన్ ద్వారా సమాచారమందించును. సమాచారము అందిన యెడల 1 ఆగస్టు 2015 వరకు ఖాదియాన్ చేరవలెను.

**(3)** 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి వయసు 17 సం॥లు, ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణులైన వారికి 19 సం॥లు మించరాదు. వయసు విషయములో పవిత్ర ఖుర్ఆన్ (హుఫ్ఫాజ్) కంఠస్తులకు మినహాయింపు ఇవ్వబడును.

**(4)** ప్రవేశ ఓత్సాహికులకు 3 ఆగస్టు 2015 తేదీన ఉ॥ 9 గం॥లకు జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో వ్రాత పరీక్ష నిర్వహించబడును. ఇందులో పవిత్ర ఖుర్ఆన్, హదీస్, ఇస్లాం, అహ్మదియ్యత్, ధార్మిక విషయములు, అరబ్బి, ఉర్దు, గణిత శాస్త్రము, ఆంగ్లము, జనరల్ నాలెడ్జ్ మొ॥ గురించి సంక్షిప్త ప్రశ్నలు ఇవ్వబడును. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్‌వ్యూ నిర్వహించబడును. అందులో పవిత్ర ఖుర్ఆన్ నాజిరహ్, ఉర్దు పుస్తకము, ఆంగ్ల పత్రిక చదివించబడి వినబడును. ఇంకా ధార్మిక విషయములు, జనరల్ నాలెడ్జ్, విద్యార్థిని ఆసక్తి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగబడును.

**(5)** ఇంటర్‌వ్యూలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నూర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించబడును. వైద్య పరీక్షలో సంతృప్తికర నివేదిక వచ్చిన ఔత్సాహికులకు జామిఅలో అహ్మదియ్యలో షరతులతో కూడిన ప్రవేశము కల్పించబడును. అనంతరం ఎప్పుడైనా విద్యార్థి జామిఅ అహ్మదియ్య విద్యాభ్యాస సమయములో అనాసక్తి, నిర్లక్ష్యము లేదా జామిఅ అహ్మదియ్య, హాస్టల్ నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించినచో అతన్ని జామిఅ నుండి తొలగించబడును.

**(6)** గౌ॥ అమీర్లు, అధ్యక్షులు, ముబల్లిఘీన్లు, ముఅల్లిమీన్ గార్లతో మనవి చేయునది ఏమనగా మంచి, నిపుణులైన విద్యావంతులు, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుటకు చురుకైన, ప్రతిభ గల, ధార్మిక సేవ చేయు ఉత్సాహము, సత్కార్య స్వభావము గల విద్యార్థులను ఎంపిక చేసి ప్రవేశ పాఠ్యాంశము ప్రకారము మంచిగా చదివించి నిర్ణీత తేదీన ఖాదియాన్‌కు పంపగలరు. **జజాకుముల్లాహు తాలా అహ్సనల్ జజా.**

**సంప్రదింపులకు ఫోన్ నంబర్లు:**

01872-500102, 09646934736, 09463324783

**సూచన:** ప్రవేశ పత్రములో ఔత్సాహిక విద్యార్థి తన టెలిఫోన్ నం. లేదా మొబైల్ ఫోన్ తప్పక వ్రాయవలెను. ఇటులనే తమ జమాఅత్ అధ్యక్షుల వారి టెలిపోన్ నం., మొబైల్ నం. కూడ వ్రాయవలెను.

(ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 12 JUL 2018 Issue No. 28

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

# ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గుణగణాలు.

**“ నబీయోంక సర్దార్ ” పుస్తకము తెలుగు అనువాదంను అనుసరించి.**

## ఆహారములలో నిరాడంబరత, ధార్మికత:-

రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అన్న పానీయములలో సదా నిరాడంబరతను పాటించేవారు. భోజనములో ఉప్పు అధికమైనను, ఉప్పు లేకున్నను, భోజనము రుచికరముగా లేకున్నను వారు అసంతృప్తి ప్రదర్శించే వారు కాదు. సాధ్యమైనంత వరకు ఇటువంటి భోజనము భుజించి వండిన వ్యక్తి బాధ పడకూడదనే ప్రయత్నించే వారు. మరీ భరించలేనట్లు వండినచో తక్కువ భుజించేవారు. కాని దీనితో నాకు బాధ కలిగినదని బహిర్గతం చేసేవారు కాదు.

(బుఖారి కితాబుల్ అత్యమహ్: అబూహురైరహ్ ఉల్లేఖనము)

వారు భోజనము చేయునప్పుడు అహారము వైపు దృష్టి సారించి ఇట్లనేవారు. కొందరు గర్వమును ప్రదర్శించుచు ఒక వస్తువును ఆధారముగా చేసుకొని అవసరము లేని విధముగా భుజించుటను నేను ఇష్టపడను.

(బుఖారి కితాబుల్ అత్యమహ్)

వారి వద్దకు ఏదైనా తినుపదార్థం వచ్చినప్పుడు అనుచరులలో పంచిపెట్టి తరువాత వారు తినేవారు. ఒకమారు వారి వద్దకు కొన్ని ఖర్జూరములు వచ్చినవి. అనుచరుల సంఖ్యను వారు అంచనా వేయగా ఒక్కొక్కరికి ఏడు ఖర్జూరములు వచ్చుచుండెను. కనుక అనుచరులందరికి ఏడు ఏడు ఖర్జూరములు పంచిరి.

(బుఖారి కితాబుల్ అత్యమహ్: అబూహురైరహ్ ఉల్లేఖనము)

హజ్రత్ అబూహురైరాహ్ ఉల్లేఖనం ప్రకారం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రొట్టే కూడ ఎన్నడు పుష్టిగా భుజించలేదు. వారు ఒకసారి దారిలో వెళ్ళుచుండగా కొందరు ఒక మేకను కాల్చి విందు చేసుకొనుచుండగా హుజూర్ (స) వారిని చూసిరి. వారు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను చూసి విందుకు ఆహ్వానించిరి. కాని హుజూర్ (స) తిరస్కరించిరి. (బుఖారి కితాబుల్ అత్యమహ్)

దీని అర్థము కాల్చిన మాంసము తినుట వారికి ఇష్టము లేదని కాదు. వారికి సమీపములోనే కొందరు నిరుపేదలు ఆకలితో అలమటించుచుండగా వారి కన్నుల ముందు ఈ విధముగా మేకను కాల్చి తినుటను వారు (స) ఇష్టపడలేదు. వారు (స) కాల్చిన మాంసమును భుజించేవారని ఇతర కథనములతో ఋజువైనది.

హజ్రత్ ఆయిషా (రజి) కథనము ప్రకారము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడు వరుసగా మూడు రోజులు పుష్టిగా భుజించలేదు. ఇదే పరిస్థితి వారి మరణము వరకు కొనసాగెను.

(బుఖారి కితాబుల్ అత్యమహ్)

భోజనము పట్ల వారు ప్రత్యేకముగా పాటించిన విషయమేమనగా ఆహ్వానము అందనిదే ఎవరు ఇతరుల ఇంటికి భోజనమునకు వెళ్ళకూడదు. ఒకసారి వారిని ఒక వ్యక్తి విందుకు పిలిచి, తమ వెంట మరో నలుగురిని కూడ తీసుకొని రాగలరని విన్నవించెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ఇంటి వద్దకు చేరుకున్నప్పుడు వారి వెంట ఐదవ వ్యక్తి కూడ ఉన్నాడని తెలిసెను. ఆహ్వానించిన వ్యక్తి బయటకు వచ్చినప్పుడు అతనితో వారిట్లనిరి. మీరు మా ఐదుగురిని విందుకు ఆహ్వానించిరి. మీరు కోరినచో ఇతన్ని అనుమతించగలరు లేనిచో ఇతన్ని తిరిగి పంపుము. అందుకు ఇంటి యజమాని ఇట్లనెను. నేను అతన్ని కూడ ఆహ్వానించుచున్నాను. ఇతడు కూడ లోనికి రావచ్చుననెను.

(బుఖారి కితాబుల్ అత్యమహ్)

వారు ఎల్లప్పుడు బిస్మిల్లాహ్ చదివి భోజనము ప్రారంభించేవారు. భోజనము ముగిసిన తరువాత వారు క్రింది పదాలలో అల్లాహ్‌ను ప్రశంసించేవారు.

**“ అల్ హంద్ లిల్లాహి హందన్ కసీరన్ తయ్యబన్ ముబారకన్ ఫీహి ఘైర ముకఫ్ఫి వలా మౌదుఉ వలా ముస్తఘ్ని అన్హు రబ్బన ”**

అనగా సర్వ ప్రశంసలకు అర్హుడు అల్లాహ్‌యే. అతడే మాకు ఆహారము అందించెను. చాలా చాలా ప్రశంసత, నిష్కల్మశ ప్రశంసత, ప్రశంస హక్కును నేను పూర్తి చేయలేనని భావించెదను. ఎన్నడు ప్రశంసించుటను నిలివేయను. అల్లాహ్ ఏ కార్యము ప్రశంసనీయము కాదని, ప్రశంసకు అర్హత లేదనే ఆలోచన నాకు రాకూడదు. ఓఅల్లాహ్! మమ్ము ఇటులనే చేయుము.

మరి కొన్ని కథనముల ప్రకారము వారు ఒక్కొక్కసారి ఈ క్రింది పదాలలో కూడ దుఆ చేసేవారు.

**“అల్ హందు లిల్లాహిల్లజి కఫానా వ అర్వానా ఘైర ముకఫ్ఫి వలా మక్ఫూర”**

అనగా సర్వ ప్రశంసలకర్హుడు అల్లాహ్‌యే. అతడే మా ఆకలి, దాహార్తిని తీర్చును. అతన్ని ప్రశంసించుటలో మేము ఎన్నడు అలసిపోకూడదు, ఎన్నడు మేము అతని పట్ల కృతఘ్నులుగా మారకూడదు.

పుష్టిగా తినక ముందే భోజనమును ముగించమని అనుచరులను వారు సదా ఆదేశించేవారు. ఒక వ్యక్తి ఆహారము ఇద్దరికి సరిపోవలెనని వారనేవారు. (బుఖారి కితాబుల్ అత్యమహ్)

వారి గృహములో ఏదేని రుచికరమైన వంటకము వండినచో ఇరుగు పొరుగు వారికి కూడ ఇవ్వవలెనని గృహిణులను వారు ఆదేశించేవారు.

(ముస్లిం కితాబుల్ బిర్రు వస్సిలహ్)

తమ చుట్టు ప్రక్కల వారికి తరచు కానుకలు పంపేవారు. నిరుపేదలైన తమ అనుచరులలో ఎవరైనా ఆకలితో వున్నారా అనే విషయమును వారి ముఖ కవలికలతోనే పసిగట్టేవారు.

### 124 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది** వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్ధనలు చేయుచు ఈ శుభకరవైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్ధనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz